

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 249 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 05, ఆగస్టు 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# న్యాయ వ్యవస్థలో.. ప్రమాదకర పైత్యాలు





జస్టిస్ గౌతమ్



జస్టిస్ రవీంద్ర



హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

బాంబే హైకోర్టు జడ్జిలు ఇద్దరు-జస్టిస్ రవీంద్ర ఘుగే, జస్టిస్ గౌతమ్ అఖండ్ చేసిన వ్యాఖ్యానాలు దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేశాయి. గాజా లో ఇజ్రాయిల్ సాగిస్తున్న జాతి హత్యాకాండకు నిరసన తెలిపేందుకై అనుమతి కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) పెట్టుకున్న అభ్యర్థనను తోసిపుచ్చే క్రమంలో స్వీయశైలీ విశేషమైన ప్రతిభతో వారు చేసిన మందలింపు నివ్వెరపోయేలా వెలువడింది. బాంబే హైకోర్టు ధర్మాసనంపై కూర్చుని వారు ముందు మీ దేశ పౌరుల కోసం దేశభక్తి ప్రదర్శించండి అని పిటిషనర్‌కు చెప్పారు. పితృస్వామిక ఆధిపత్య కంఠస్వరంతో వారు ఇంకా ఇలా అన్నారు. మన దేశంలో పరిష్కరించుకోవలసిన సమస్యలు కావలసినన్ని వున్నాయి. ఇలాంటిదేదీ అవసరమని మేము భావించడం లేదు. మీరు చాలా హ్రస్వ దృష్టితో వ్యవహరిస్తున్నారని చెప్పడానికి నేను

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



## కాళేశ్వరం కమిషన్‌కు కేబినెట్ ఆమోదం

3

అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను తీసుకుంటాం

లక్షకోట్ల ప్రాజెక్టు కుంగిపోవడం బాధాకరం

అసెంబ్లీలో చర్చకు పెడతామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన

## సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం

2

పోలీసులకు వరుస ఫిర్యాదులు రాక మరో నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదు

## అదనపు జడ్జిగా జస్టిస్ తుహిన్ కుమార్ ప్రమాణం

అమరావతి,ఆగస్టు4(జై భీమ్ న్యూస్) :

ఏపీ హైకోర్టు అదనపు జడ్జిగా జస్టిస్ తుహిన్ కుమార్ గేదెల ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ ప్రమాణస్వీకారం చేయించారు. తుహిన్ నియామకంతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 30కి చేరింది. తుహిన్ కుమార్ స్వస్థలం ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా కత్తుల కవిటి గ్రామం. 1994 మార్చి 9న బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా ఆయన పేరు నమోదైంది. 2000-2004 మధ్య హైకోర్టులో ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా సేవలు అందించారు. 2010-14 మధ్య జీఎంసీ తరఫున హైకోర్టులో స్టాండింగ్ కౌన్సిల్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2016-17లో ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.

## జర్నలిజంలో నైపుణ్యాలకే ప్రాధాన్యం

మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి

2





## పరిశ్రమ ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం ముందుంటుంది

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2

## ప్రాజెక్టులో అక్రమాలకు కేసీఆర్ బాధ్యుడు

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

2



జై భీమ్ POWER OF PEOPLE

# న్యాయ వ్యవస్థలో ప్రమాదకర పైత్యాలు

మొదటి పేజీ తరువాయి

విచారిస్తున్నాను. ఇక్కడ జరుగుతున్నదేమిటనేదాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మీరు గాజా పాలస్తీనాల వైపూ చూస్తున్నారు. మీ దేశం కోసం మీరేమైనా చేయొద్దా? మీ దేశం కేసి చూడండి" అన్నారు. అంతటితో ఆగక "మీరు దేశభక్తులై మెలగండి. ఇది దేశభక్తి కాదు" అని ముక్తాయించారు. తామే ధర్మమూర్తులుగా మాట్లాడుతున్నామనే భ్రాంతిలో వారు ఇంకా ఇలా సెలవిచ్చారు. దానివల్ల ఎంత దుమారం రేగుతుంతో మీకు తెలియదు. పాలస్తీనా వైపో ఇజ్రాయిల్ వైపో పోవడం. ఇలా ఎందుకు చేయాలనుకుంటున్నారు? మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీని బట్టి చూస్తే దీనివల్ల మన విదేశాంగ విధానంపై పడే ప్రభావమేంటో మీకు అర్థం కాదు." ఇంకా ఇలా చెప్పారు: "మీరు భారత దేశంలో రిజస్టరైన సంస్థగా వున్నారు. మీరు చెత్త పోగేయడం, కాలుష్యం, మురికి నీరు, వరదల వంటి సమస్యలు తీసుకోవచ్చు. మేము కేవలం కొన్ని ఉదాహరణలే ఇస్తున్నాము. వాటిపై మీరు నిరసన తెల్పడం లేదు. మన దేశానికి వేల మైళ్ల దూరంలో ఎక్కడో జరుగుతున్నదాని గురించి నిరసన చెబుతున్నారు".

**ఆ సంఘీభావ చరిత్ర తెలిస్తేనా?..**

ఈ న్యాయమూర్తులకు భారత స్వాతంత్ర్య పోరాట చరిత్ర తెలియక పోవడం విచారకరమైన విషయం. అలాగే తర్వాత వరుసగా వచ్చిన ప్రభుత్వాలు పాలస్తీనా సమస్యకు మద్దతుగా తీసుకున్న వైఖరి ఏమిటో కూడా వారికి తెలియదనిపిస్తుంది,తమ స్వాతంత్ర్యం కోసం,స్వంత దేశాన్ని పొందేందుకు తమకు గల హక్కు కోసం పాలస్తీనా ప్రజలు చేసే పోరాటాన్ని భారత దేశం నిరంతరాయంగా సంఘీభావం చూపుతూనే వుంది. వారికి చెందాల్సిన వారి భూభాగాన్ని వారికి చెందకుండా చేసేందుకు ఇజ్రాయిల్ దశాబ్దాలుగా దూరంగా వుంచుతూనే వుంది. ఈ విషయాల్లో వారు పూర్తి అజ్ఞానంలో మునిగి తేలుతున్నారనిపిస్తుంది. గాజాలో సాగుతున్న ఘోరమైన జాతి హత్యాకాండపై అంతర్జాతీయంగా అంతకంతకూ ఖండన పెరుగుతున్న అంశంలోనూ వారు అంతే అజ్ఞానంలో వున్నారు. అంతర్జాతీయ న్యాయస్థానం, అలాగే ఐక్యరాజ్య సమితికి సంబంధించిన వివిధ సంస్థలు స్పష్టంగా ప్రకటించిన అభిప్రాయాలు దాన్నే ప్రతిబింబిస్తున్నాయి. ఆఖరుకు ఫ్రాన్స్‌తో సహా పాశ్చాత్య దేశాల ప్రభుత్వాలు కూడా గాజా ప్రజలను ఆకలితో మాడ్చే ఇజ్రాయిల్ ఘాతుకాలను వ్యతిరేకించా ల్సిందేనని అంతర్గత నిరసనను ఎదుర్కోవలసి వచ్చింది. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల ప్రకటనను ఘోరంగా ఉల్లంఘిస్తూ ఆ ప్రజలను తిండి లేకుండా మాడ్చి లొంగదీసుకోవాలని చూడటాన్ని వారు నిరసిస్తున్నారు.

**ప్రభుత్వం కూడా దిగిరాలేదా?**

ఇప్పటికి వచ్చేసరికి భారత ప్రభుత్వం కూడా ఇజ్రాయిల్ జాతి హత్యాకాండ తీవ్రత నిజమేనని ఒప్పుకోక తప్పని పరిస్థితి ఏర్పడింది. న్యూయార్క్ లోని ఐక్యరాజ్య సమితిలో భారత దేశ శాశ్వత ప్రతినిధి ఇలా పేర్కొన్నారు: "అక్కడ ఆరోగ్యం,విద్యా పరిస్థితులు చాలా ఇబ్బందికరంగా వున్నాయి. గాజాలో 95 శాతం ఆస్పత్రులు దెబ్బ తినిపోవడమో నాశనం చేయబడటమో జరిగింది. మానవ హక్కులకు సంబంధించిన హైకమిషనర్ కార్యాలయం చెప్పే వివరాల ప్రకారం 6,50,000 మందికి పైగా పిల్లలు 20 మాసాలుగా ఎలాంటి బళ్లు,చదువులు లేకుండా వున్నారు." కనుక జస్టిస్ రవీంద్ర ఘగే, గౌతమ్ అఖండ్ అనే ఇద్దరు న్యాయమూర్తులు అంటున్నట్టు ఇది కేవలం విదేశాంగ విధానంపై దుమ్ము రేపే నిరసన కాదు. మానవతా మహోపద్రవం సంభవిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వమే మట్టి కరవాల్సిన పరిస్థితి.

**కమ్యూనిస్టు వ్యతిరేక జాడ్యం..**

ఈ జడ్జిలు ఇలా మాట్లాడటానికి కారణం కేవలం విదేశాంగ విధానం గురించిన ఆందోళన మాత్రమే కాదు. వారు అంతగా రెచ్చిపోవడం వెనక ఖచ్చితంగా కమ్యూనిస్టు వ్యతిరేక మనస్తత్వం ఇమిడి వుంది. వారు ఎంతో అయిష్టంగానే అంగీకరించిన సమస్యలు-చెత్త పోగు పోయడం, వరదలు, కాలుష్యం వంటివి కమ్యూనిస్టులు చేపట్టే ప్రాథమిక సమస్యలే. సిపిఐ(ఎం) కార్యకర్తలు ప్రతిరోజూ క్షేత్ర స్థాయిలో అలాంటి సమస్యలపై కృషి చేయడంలో నిమగమై వుంటారు. అయితే స్థానిక సమస్యలపై చురుగ్గా పని చేసినంత మాత్రాన అంతర్జాతీయ ప్రాధాన్యతగల అంశాలపై నిరసన సంఘీభావం ప్రకటించే హక్కు లేకుండా పోదు. ఆ హక్కులు భారత రాజ్యాంగంలోనే పొందుపర్చబడి వున్నాయి.

**అంబేద్కర్ స్పష్టీకరణ..**

వాస్తవానికి భారత రాజ్యాంగం న్యాయ వ్యవస్థ స్వతంత్రత, కార్యనిర్వాహక వ్యవస్థ నుంచి విడదీయడం అనే అంశంపై పూర్తి స్పష్టంగా వుంది. 1948 డిసెంబర్ 10న న్యాయ వ్యవస్థ స్వయం ప్రతిపత్తి గురించి చెప్పే 50వ అధికరణంపై మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ ఇలా అన్నారు. న్యాయ వ్యవస్థ స్వతంత్రతకు సంబంధించిన ఈ అధికరణం విషయంలో మా మధ్య ఎలాంటి తేడాలు రాలేదు. దీని ద్వారా మేము న్యాయ వ్యవస్థ స్వతంత్రంగా వుండాలనే అంశం చెప్పదలిచాము. కనుక ఆది ఆ విధంగానే ఆదేశిక సూత్రాలలో భాగంగా వుంటుంది". మరో సందర్భంగా 1949 మే 14న కూడా అంబేద్కర్ ఇదే విషయం మళ్ళీ ప్రకటించారు. "రాజ్యాంగంలో ఈ అధికరణం ద్వారా న్యాయ వ్యవస్థ స్వతంత్రంగా వుండాలని మాత్రమే గాక సమర్థవంతంగా వుండాలని కూడా మా ఉద్దేశమని నేను చెప్పదలచాను". అయితే ఇప్పుడు మనం ఎదుర్కొంటున్న ఈ చీకటి కాలంలో "న్యాయ వ్యవస్థ స్వయం సమర్థత" అనే ఈ భావన ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఈ పైత్యపు లక్షణాలు బాంబే హైకోర్టు న్యాయమూర్తులలోనే గాక సుప్రీంకోర్టు ఇచ్చిన కొన్ని ఉత్తర్వులలో కూడా అవి గోచరించడం విచారం కలిగిస్తుంది. అయోధ్య తీర్పు, జమ్ము కాశ్మీర్ ప్రజలకు రాజ్యాంగం ఇచ్చిన స్వయం ప్రతిపత్తిని హరించడం, మనీ లాండరింగ్ చట్టం సవరణలకు ఆమోద ముద్ర వేయడం ద్వారా ఇ.డి కి ఆయుధాలివ్వడం ఈ కోవకు చెందినవే. దిగువ కోర్టుల నుంచి అత్యున్నత న్యాయస్థానం వరకూ ఈ పోకడలే ప్రదర్శితమవుతున్నాయి. కార్యనిర్వాహక వ్యవస్థగా, నిబద్ధంగా వ్యవహరించాలనే పోకడ కనిపిస్తోంది.

**నాజీ జర్మనీ పాఠాలివే..**

చరిత్ర చెప్పిన పాఠాలు మర్చిపోతే అవే పునరావృతమవుతాయి. నాజీ జర్మనీలో నురేంబర్గ్ శాసనాలు ఇందుకొక ప్రమాదకర హెచ్చరికలుగా వున్నాయి. యూదులకు పౌర హక్కులు లేకుండా సమాజ జీవితం నుంచి దూరంగా వుంచడానికి తెచ్చిన శాసనాలవి. వాటికవే న్యాయపరమైన ఉత్తర్వులు కాకున్నా న్యాయం చేకూర్చే ప్రక్రియను అవి దాదాపు తలకిందులు చేశాయి. యూదులూ మైనారిటీలను వేధించేందుకు,సమాజం నుంచి పౌర జీవితం నుంచి వెలివేసేందుకు నాజీ పాలకులు తమ పథకంలో న్యాయ వ్యవస్థను కూడా భాగంగా చేసుకున్నారు. ధైర్యశాలులైన ఏ కొంత మందినో మినహాయిస్తే అది కూడా అందుకు అనుగుణంగా పనిచేసింది. జడ్జిలు,ప్రాసిక్యూటర్లు ఈ వివక్షతాయుత చట్టాలే అమలు చేశారు. రాజకీయ అవసరాలు,రాజ్యం భావజాలానికి,న్యాయ సూత్రాలకు తిలోదకాలిచ్చారు. ఇప్పుడు మన దేశంలో హిందూత్వ భావజాలం విషపూరతంగా వ్యాపిస్తున్న నేపథ్యంలో మన ప్రజాస్వామ్య, లౌకిక, రిపబ్లిక్ అలాంటి ప్రమాదకర పరిస్థితినే ఎదుర్కొంటున్నది. న్యాయ వ్యవస్థతో సహా మొత్తం రాజ్యంపై అది ఫాసిస్టు తరహా మెజారిటీ వాదాన్ని రుద్దాలని చూస్తుంది. న్యాయ వ్యవస్థతో సహా అన్ని రంగాలూ ఈ ముప్పును ఎదుర్కొంటున్నాయి. ఇంకా దాన్ని విస్మరించడమంటే వినాశాన్ని కొనితెచ్చుకోవడమే. ఒక వ్యాఖ్యాత దీనిపై గగుర్పాటు కలిగేలా ఇలా హెచ్చరిక చేశారు: "కోర్టులు కూడా హిందుత్వ తర్కం మొదలెట్టడం అంటే మనం దిగులు పడవలసిన సమయం వచ్చిందన్న మాటే. ఇప్పటికే మన నెత్తి పైకి కూడా నీళ్ళు వచ్చేశాయి%ౌ%". కనుక మనం ఈ ప్రమాదకర పోకడను అడ్డుకుని వెనక్కు కొట్టకపోతే దాని కబంధ హస్తాల్లో చిక్కుకు పోవలసిందే.

# పరిశ్రమ ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం ముందుంటుంది

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణం కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల కాలంలోనే హైదరాబాద్‌ను గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీ)కు హబ్‌గా మార్చామని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత ఫార్మా దిగ్గజం ఎలీ లిల్లీ (ఎలి లిల్లి అండ్ కో) హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్‌ను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ చరిత్రలో ఈ ఘట్టం ఒక మైలురాయిగా నిలిచిపోతుందని వ్యాఖ్యానించారు. పారిశ్రామిక అభివృద్ధి సహా అన్ని రంగాల్లో తెలంగాణను ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలపడమే తమ లక్ష్యమని, ఆ దిశగా చిత్తశుద్ధితో చేస్తున్న ప్రయత్నాలకు హైదరాబాద్ జీసీసీ హబ్‌గా ఎదగడం ఒక నిదర్శనమని చెప్పారు. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని, సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. ఎలీ లిల్లీ వంటి ప్రపంచ స్థాయి సంస్థ హైదరాబాద్‌కు రావడం గర్వకారణం. ఇప్పటికే హైదరాబాద్‌లో 2 వేలకు పైగా లైఫ్ సైన్సెస్ కంపెనీలు, 200 అంతర్జాతీయ సంస్థలు ఉన్నాయి. దేశంలో తయారవుతున్న టీకాలలో ప్రతి మూడో టీకా ఇక్కడే ఉత్పత్తి అవుతోంది. జీనోమ్ వ్యాలీ దేశంలోనే అతిపెద్ద లైఫ్ సైన్సెస్ పరిశోధనాభివృద్ధి కేంద్రంగా ఉంది. ఈ విజయం హైదరాబాద్‌లోని ప్రతిభ, పాలసీ దృఢత, మరియు బలమైన మౌలిక సదుపాయాలకు నిదర్శనం. మధుమేహం, క్యాన్సర్, ఇమ్యునాలజీ, న్యూరోసైన్స్ వంటి రంగాల్లో ఎలీ లిల్లీ చేసే కృషి ఒక 'గేమ్ ఛేంజర్' అవుతుంది. పరిశ్రమలకు అనువైన వాతావరణాన్ని కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుంది. హైదరాబాద్‌లో పని చేయబోయే ఎలీ లిల్లీ ఉద్యోగులు ఇకపై తెలంగాణ కుటుంబ సభ్యుల్లాంటి వారే. వారి సహకారంతో తెలంగాణను భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా మాత్రమే కాకుండా, ప్రపంచంలో ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణలకు నంబర్ వన్ హబ్‌గా అభివృద్ధి చేస్తాం" అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులతో పాటు ఎలీ లిల్లీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ డియాగో రావ్, ఇండియా ప్రెసిడెంట్ విన్సెలోవ్ టకర్, మేనేజింగ్ డైరెక్టర్ మనీష్ అరోరా ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులో అక్రమాలకు కేసీఆరే బాధ్యుడు

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ అందించిన నివేదికను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేబినెట్ ముందుంచారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నివేదికలోని సంచలన విషయాలు బయటపెట్టారు. బ్యారేజీల నిర్మాణాల గతప్రభుత్వం అనుసరించిన విధివిధానాలు, ఆర్థిక అవకతవకలకు సంబంధించిన పూర్తి నివేదికను జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదికను నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేబినెట్ ముందుంచారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నివేదికలోని వివరాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఆయన వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టో జరిగిన అవకతవకలు, అక్రమాలకు.. ప్రత్యక్షంగా, పరోక్షంగా కేసీఆర్ బాధ్యుడని జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ నివేదికలో పొందుపరచిందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు డీపీఆర్ మొదలుకుని నిర్మాణం, నిర్వహణ వైఫల్యాలకు, అక్రమాలకు కారకులెవరనే అంశాలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ నివేదిక సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టులో జరిగిన అక్రమాలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్తో పాటు మాజీ మంత్రి హరీష్ రావు ప్రధాన బాధ్యులని పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్ట్ వద్దని నిపుణులు సూచించినప్పటికీ.. ఉద్దేశపూర్వకంగా వారి నివేదికను తొక్కిపెట్టారని కాళేశ్వరం కమిషన్ తేల్చింది. ఇదే సమయంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పార్టీ ముఖ్యనేతలతో మెదక్ జిల్లా ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్లో సమావేశం నిర్వహించారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అంటూ మండిపడ్డారు. కేబినెట్ సమావేశం అనంతరం కొంతమంది నేతలు అరెస్టులు జరిగే అవకాశముందని.. అయిన ఆందోళపడవద్దని పార్టీ శ్రేణులకు సూచించారు.

# బిఆర్ఎస్‌కు గువ్వల బాలరాజు రాజీనామా

**మహబూబ్‌నగర్,ఆగస్ట్4(జై భీమ్ న్యూస్):**

భారత్ రాష్ట్ర సమితి పార్టీకి పెద్ద షాక్‌గా మాజీ ఎమ్మెల్యే, నాగర్‌కర్నూల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు డా. గువ్వల బాలరాజు రాజీనామా చేశారు. సోమవారం తన పదవులు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు- ప్రకటించారు. ఈ నిర్ణయం సులభం కాదని, ముఖ్యంగా ఐక్యత అవసరమైన ఈ సమయంలో బాధతో తీసుకున్న నిర్ణయమని ఆయన స్పష్టం చేశారు. మన నాయకత్వంలో నేర్చుకున్నాను, ఎదిగాను, సేవ చేసాను. పార్టీ ద్వారా లభించిన గుర్తింపు, గౌరవాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటానని గువ్వల తెలిపారు. అలాగే, నా మిషన్ మాత్రం కొనసాగుతుంది - చివరి వరుసలో ఉన్న వ్యక్తిని నిలబెట్టడం నా లక్ష్యం అని స్పష్టం చేశారు. గువ్వల బలరాజు తన రాజీనామా వెనుక ఎటు-వంటి నిందలు లేవని, కేవలం గౌరవం , కృతజ్ఞతతోనే పార్టీకి వీడ్కోలు చెబుతున్నానని చెప్పారు. 'ఇది బాధతో కూడిన రాజీనామా - కానీ పార్టీ పట్ల నా గౌరవం మారదఅని తుది వాక్యంలో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. ఈనెల 9న గువ్వల బాలరాజు బీజేపీలో చేరనున్నారు.

# జర్నలిజంలో నైపుణ్యాలకే ప్రాధాన్యం

**మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి**

**హైదరాబాద్,ఆగస్ట్4(జై భీమ్ న్యూస్) :**

నైపుణ్యంతో కూడిన జర్నలిజాన్ని సమాజానికి అందించాలని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ భవనంలో గిరిజన జర్నలిస్టులకు రెండు రోజులపాటు- శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టులు వృత్తితోపాటు- తమని తాము తీర్చిదిద్దుకుంటూ జర్నలిజంపట్ల ఆసక్తి కనబరిచేలా వార్తలు రాయాలన్నారు. అందులోభాగంగానే గిరిజన జర్నలిస్టులకు రెండు రోజుల శిక్షణా తరగతులు ఏర్పాటు- చేశామన్నారు. అదే విధంగా విడతల వారీగా ఈ జర్నలిస్టుల శిక్షణా తరగతులు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. సమాచార శాఖ అదనపు సంచాలకులు డి.ఎస్. జగన్ మాట్లాడుతూ, గిరిజన జర్నలిస్టులకు మీడియా అకాడమి శిక్షణా తరగతులు నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు. నేను కూడా గిరిజన బిడ్డనే కాబట్టి ఈ విధంగా మిమ్మలను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అదే విధంగా శిక్షణలో పాల్గొంటున్న గిరిజన విలేకరులు మన గిరిజన జాతి ఔన్నత్యాన్ని చాటేలా కృషి చేయాలని కోరారు. శిక్షణా తరగతులలో ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ జర్నలిజం గతం, వర్తమానం, భవిష్యత్తు - మీడియా ధోరణులు, ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా యూట్యూబ్ లో వస్తున్న వార్తల గురించి వివరించారు. దిశ ఎడిటర్ మార్కండేయ వార్తా కథనాలు - ప్రత్యేక కథనాలు ఎలా రాయాలో తెలియజేశారు. గిరిజన జర్నలిస్టులు అడవి బిడ్డలు కాబట్టి వారు ప్రత్యేక వ్యాసాలు రాయాలన్నారు. సీనియర్ జర్నలిస్ట్ గోవింద్ రెడ్డి నేర వార్తల సేకరణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, చట్టాలపై అవగాహన ఉండాలని, వార్తలు సేకరించే ముందు నిజనిర్ధారణ చేసుకొని చేసుకుని వ్రాయాలని ఆయన సూచించారు, అలాగే నేర వార్తలు లలో చేయాల్సినవి చేయకూడనివి అంశాలపై క్లుప్తంగా వివరించారు. సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి సమాచార హక్కు చట్టం-2005 గురించి సమగ్రంగా వివరించి జర్నలిస్టుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర రావు, గిరిజన జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.



# సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం

**పోలీసులకు వరుస ఫిర్యాదులు రాక**
**మరో నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదు**

**హైదరాబాద్,ఆగస్ట్4(జై భీమ్ న్యూస్):**

సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ సంస్థ నిర్వాహకులు ఐవీఎఫ్ చికిత్సకు వచ్చిన వారిని సరోగసి పేరిట మోసం చేసి డబ్బులు తీసుకున్నారని ఫిర్యాదులు అందాయి. పలువురు ఫిర్యాదులు చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో ఈ మేరకు గోపాలపురం పోలీసులు మరో 4 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. తమకు అందించిన మెడికల్ రిపోర్టులు తీసుకొచ్చి బాధితులు ఫిర్యాదు చేస్తున్నారు. నల్గొండకు చెందిన దంపతుల నుంచి ఫెర్టిలిటీ నిర్వాహకురాలు నమ్రత రూ.44 లక్షలు కాజేసింది. బాధితుల ఫిర్యాదు మేరకు నమ్రత, సదానందం, చెన్నారావు, అర్చన, సురేఖపై కేసు నమోదైంది. హైదరాబాద్‌కు చెందిన బాధితురాలి ఫిర్యాదు మేరకు మరో కేసు నమోదైంది. సరోగసి చేస్తామని బాధితురాలికి నమ్రత హార్మోన్ ఇంజక్షన్‌లు ఇచ్చింది. కొన్ని రోజుల తర్వాత కల్యాణి గ్యాంగ్ విశాఖకు పిలిచి స్పెర్మ్ తీసుకొని పంపింది. ఈ వ్యవహారంలో సరోగసి పేరుతో రూ.18 లక్షలు కాజేశారు. ఈ ఘటనకు సంబంధించి నమ్రత, డా.విద్యులత, కల్యాణి, శేషగిరి, శ్రీనివాసరెడ్డిపై కేసు నమోదైంది. ఎన్నారైలను కూడా నమ్రత గ్యాంగ్ మోసం చేసినట్లు- ఫిర్యాదు అందింది. బాధితుల నుంచి రూ.25 లక్షలు కాజేశారు. దీంతో నమ్రతపై పోలీసులు కేసు నమోదు చేశారు. హైదరాబాద్‌కు చెందిన బాధితుల నుంచి ఈ గ్యాంగ్ రూ.50 లక్షలు కాజేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు నమ్రత, చెన్నారావు, సురేఖపై కేసు నమోదు చేశారు.

# అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్ అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ

**మహబూబాబాద్, జై భీమ్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో పాలు జిల్లాలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగను మహబూబాబాద్ టౌన్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే రాజమహేంద్రవరంకు చెందిన గొర్రెల చిన్న బాబు అనే వ్యక్తిని మహబూబాబాద్ టౌన్ ఎస్ఐ శివ తమ సిబ్బందితో కలిసి నర్సంపేట బైపాస్‌లో వాహన తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా ద్విచక్ర వాహనంపై వస్తున్న చిన్న బాబు ని అదుపులోకి తీసుకొని విచారణ చేయగా గతంలో చేసిన నేరాలను ఒప్పుకోవడం జరిగింది. నిందితుని దగ్గర నుండి ద్విచక్ర వాహనం మరియు బంగారు ఆభరణాలు స్వాధీన పరుచుకుని కోర్టులో హాజరు పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాద్ డిఎస్పి తిరుపతిరావు సీఐలు శరవయ్య అతి రామ్ నాయక్ ఎస్ఐ ప్రశాంత్ బాబు తమ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# సంపాదకీయం

## చట్టాలు కాలరాసి నీటి వ్యాఖ్యాలు మాట్లాడటమా..?

బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ మారడంపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పెద్దగా సంచలనం కలిగించ లేదు. మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీం ధర్మాసనం తీర్పు ఇచ్చినా పెద్దగా చర్చ సాగలేదు. ఎమ్మెల్యేలపై అనర్హతవేటు పడుతుందని బిఆర్ఎస్ ఆశపడింది. కానీ అలా జరగలేదు. అయితే ఈ విషయంలో ఎవరికి వారు తీర్పుపై తమకు అనుకూలంగా భాష్యాలు చెప్పుకున్నారు. నిజానికి చట్టాలను ఉల్లంఘిస్తున్న వారు చట్టాలను అమలు చేయాలని కోరడమే పెద్ద తప్పు. ఎన్నో చట్టాలను చట్టుబండలు చేసిన నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యేల విషయంలో మాత్రమే వారిని అనర్హులను చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చింది. ఎందుకంటే వారు అధికారంలో ఉండగా గంపగుత్తగా టిడిపి, సిపిఐ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్న విషయం ప్రజలు మరచిపోలేదు. వారిని ఎలా చేర్చుకున్నా తప్పే. ఎందుకంటే రాజకీయంగా నిజాయితీగా లేరని ఈ విషయం స్పష్టం చేసింది. దీనికి వక్రభాష్యాలు చెప్పడం బిఆర్ఎస్ నేతలు మానుకోవాలి. గొర్రెల స్కామ్‌లో వేయికోట్లు, కాళేశ్వరంలో లక్షకోట్లు, రైతుబంధులో వేలకోట్లు, ఈ ఫార్ములా రేసులో కొన్నికోట్లు ఇలా దోచుకుని చట్టాలను చట్టుబండలు చేసి, ప్రజాధనాన్ని దోచుకున్న వారికి ఫలాన చట్టం అమలు చేయాలని కోరడం లేదా డిమాండ్ చేయడం సరికాదు. అలాంటి అర్హత వారికి ఎప్పటికీ లేదు. అందుకే సుప్రీం తీర్పు వచ్చినా ప్రజల్లో ఎక్కడా పెద్దగా స్పందన కానరావడం లేదు. ఇక సుప్రీం తీర్పు అమలు చేయాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం గురించి ఓ విషయం చెప్పుకోవాలి. హైదరాబాద్‌లో ఉమ్మడి ఎపిలో వైఎస్ సిఎంగా ఉన్న సమయంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చారు. దీనిపై కోర్టులో నలిగి చివరకు సుప్రీం కోర్టు జర్నలిస్టులకు స్థలం అప్పగించాలని ఆదేశించింది. సుప్రీం చీఫ్ జస్టిస్ ఇచ్చిన ఆదేశాన్ని కూడా ఆనాటి కెసిఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఆనాడు సుప్రీం తీర్పును పట్టించుకోని, అమలు చేయని పాలకులు బిఆర్ఎస్ నేతలు. తీర్పులను పట్టించుకోని వీరు పాలనకు అనర్హులు. చట్టాలను ఉల్లంఘించడం, వాటిని అమలు చేయకపోవడం, పూర్తిగా అవినీతిలో కూరుకు పోవడం,కుటంబ సభ్యులకే పదవులు కట్టబెట్టుకోవడం వంటి అనేక అరచకాలకు పాల్పడ్డవారు పాలకులుగా అనర్హులు. అలాంటి వారు సుప్రీం తీర్పు అమలుచేయాలని కోరడంలో అర్హత లేదు. ఇకపోతే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్రంగా ఉందని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. ఈ పరిస్థితుల్లో ఉప ఎన్నికలు వస్తే గెలుపు తమదే అన్న ధీమాతో బిఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించి ఉంటుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి సహజంగానే ఉప ఎన్నికలు వస్తే ఇబ్బంది ఉంటుంది. అందుకే ఉప ఎన్నికలు వస్తాయని ప్రచారం చేసుకుంటున్నారు. నిజానికి పార్టీ ఫిరాయిస్తే అనర్హత వేటు పడుతుందన్న భయం లేకపోతే ఎమ్మెల్యేలు గెలిచిన పార్టీలో కాకుండా అధికారంలో ఉన్న పార్టీలో ఉంటారు. బిఆర్ఎస్ నుంచి ఏడాది క్రితమే మరో పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీతో జట్టు కట్టేవారు. ఇప్పటకే ఓ 20 మంది గోడదూకేవారు. ఈ నేపథ్యంలో ఎన్నికైన సభ్యులు చేజారి పోకుండా కాపాడు కోవడంతో పాటు, పార్టీకి ఉజ్వల భవిష్యత్తు ఉందని పార్టీ శ్రేణుల్లో నమ్మకం కల్పించే దుకు బీఆర్ఎస్ నానా తంటాలు పడుతోంది. అందుకే ఉప ఎన్నికలు రావాలని కోరుకుంటోంది. ఈ కారణంగానే మూడు నెలల తర్వాత ఉప ఎన్నికలు రావడం ఖాయమని ఆ పార్టీ ప్రచారం చేసుకుంటోంది. నిజానికి ఒకప్పుడు చట్ట సభల స్పీకర్లు పార్టీలకు అతీతంగా, న్యాయబద్ధంగా నడుచుకొనేవారు. వారి నిర్ణయాలు పార్టీలకు అతీతంగా చట్టబద్దంగా ఉండేవి. కాలక్రమంలో స్పీకర్లు చట్టసభల్లో తాము ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీల ప్రయోజనాలకు అనుగుణంగా స్పీకర్లు నిర్ణయాలు తీసుకోవడం మొదలుపెట్టారు. గత బిఆర్ఎప్ ప్రభుత్వ హయాంలో నాటి స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఇలాగే వ్యవహరించారు. పార్టీ ఆదేశాల మేరకు నడుచుకున్నారు. ఆనాడు లేని నిబంధనల గురించి ఇవాల బిఆర్ఎస్ వాదిస్తోంది. నిజానికి సభలో అసలు చర్చకే ప్రాధాన్యం లేకుండా పోయింది. కేవలం ఇప్పుడే మళ్లీ అసెంబ్లీలో చర్చలు సాగుతున్నాయి. స్పీకర్లు సరైన నిర్ణయం తీసుకోక పోవడం వల్లనే స్పీకర్ల అధికారాల్లో జోక్యం చేసుకొవాలని సుప్రీం గడప తొక్కుతున్నారు. సర్వోన్నత న్యాయస్థానానికి సైతం పరిమితులు ఉన్నందున వివాదాలు సత్వరం పరిస్కారం కావడం లేదు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు అనర్హత వేటు వేస్తుందని బీఆర్ఎస్ ఆశించింది. అప్పటికే పార్టీ ఫిరాయించిన వారిపై సుప్రీంకోర్టు చర్యలు తీసుకుంటుందని బలంగా చెప్పడం ద్వారా మరికొందరు పార్టీ ఫిరాయించకుండా బీఆర్ఎస్ అడ్డుకోగలిగింది. అయితే సుప్రీంకోర్టు తీర్పు ఆ పార్టీకి ఆశాభంగం కలిగించింది. ఫిరాయింపుల విషయంలో నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్‌కు మూడు నెలల గడువు విధించింది. ఈ గడువుకు లోబడి స్పీకర్ నిర్ణయం తీసుకోని పక్షంలో పరిస్థితి మళ్లీ మొదటికి వస్తుంది. ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఉండాలన్నా, చట్టసభలు–న్యాయ వ్యవస్థ మధ్య ఘర్షణ తలెత్తరాదన్నా నిర్ణయాలు తీసుకోవడంలో స్పీకర్‌కు పార్లమెంటు గడువు విధించాలని సుప్రీంకోర్టు తన తాజా తీర్పులో పేర్కొంది. స్పీకర్ వద్ద వివాదాలు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండడం సరికాదు. ఫిరాయింపుల నిరోధక చట్టం అపహాస్యం కాకుండా సత్వర చర్యలు తీసుకోవాలి. పాలకులుగా ఏ పార్టీ వారు ఉన్నా చట్టాలు సక్రమంగా అమలు కావాలి. అధికార పార్టీ ప్రయోజనాలు కాపాడటానికి స్పీకర్లు ప్రాధాన్యం ఇస్తున్నందున సమస్యలు వస్తున్నాయి. సకాలంలో నిర్ణయాలు వెలువడటం లేదు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన కొంత మంది ఎమ్మెల్యేలను నాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. ఇలా చేయడం అనైతికం, అక్రమం అని టీఆర్ఎస్ అధినేతగా ఉన్న కేసీఆర్ ఆక్రోశించారు. ఒక పార్టీ తరఫున గెలిచిన వారిని మరో పార్టీలో ఎలా చేర్చుకుంటారని ప్రశ్నించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక, ముఖ్యమంత్రి అయిన కెసిఆర్ కూడా కాంగ్రెస్–తెలుగుదేశం –కమ్యూనిస్టు పార్టీలకు చెందిన సభ్యులను తమ పార్టీలో కలుపుకొన్నారు. అప్పట్లో శాసనసభలో కేసీఆర్‌కు బొటాబొటి మెజారిటీ మాత్రమే ఉన్నందున భయంతో వీరిని చేర్చుకున్నారు. అయినా ఆనాడు తప్పని వాదించిన కెసిఆర్ తరవాత అదే పద్దతిలో వెళ్లడం ముమ్మాటికీ తప్పుగానే భావించాలి. రెండోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి అయినప్పుడు కూడా సభలో సొంతంగా కావల్సినంత మెజారిటీ ఉన్నా కాంగ్రెస్, తెలుగుదేశం సభ్యులను చేర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా లభించకుండా చేశారు. నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చిన కేసీఆర్ చర్యను అంతా ఆక్షేపించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమైంది. అప్పట్లో తన చర్యను సమర్థించుకున్న బిఆర్ఎస్‌కు ఇవాళ కాంగ్రెస్ చర్యలు వ్యతిరేకించడం సరికాదు. అందువల్ల స్పీకర్లు చట్టబద్దంగా వ్యవహరించాలి. పాలకులు చట్టబద్దంగా నడుచుకోవాలి. అప్పుడే ప్రజాస్వామ్యం బలపడు తుంది.

## కౌశిక్ రెడ్డిపై కేసుల్లో స్టే

**హైదరాబాద్,ఆగస్టు4(జై భీమ్ న్యూస్):**

తనపై పలు పోలీసు స్టేషన్లలో నమోదైన కేసులను కొట్టివేయాలని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని పలు పోలీసుస్టేషన్‌లలో కౌశిక్ రెడ్డిపై కేసులు నమోదయ్యాయి. కాంగ్రెస్ నేతలు ఇచ్చిన ఫిర్యాదుతో.. ఒకే ఘటనపై వేర్వేరు పోలీసు స్టేషన్‌లలో కేసులు పెట్టారని కౌశిక్ రెడ్డి న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు. కేసులపై స్టే విధించి, అరెస్టు చేయకుండా ఆదేశాలివ్వాలని మధ్యంతర పిటిషన్ వేశారు.

# కాళేశ్వరం కమిషన్‌కు కేబినెట్ ఆమోదం

**అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను తీసుకుంటాం**

**లక్షకోట్ల ప్రాజెక్టు కుంగిపోవడం బాధాకరం**

**అసెంబ్లీలో చర్చకు పెడతామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన**

**హైదరాబాద్,ఆగస్టు4(జై భీమ్ న్యూస్) :**

కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదిక కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. దీనిని అసెంబ్లీలో పెడతామని అన్నారు. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని చెప్పారు. క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దీనిపై అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు– తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాక భవిష్యత్తు కార్యాచరణతో పాటు– కమిషన్ సూచనలను అమలు చేసేందుకు ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ఎవరిపైనా కక్ష సాధింపులు, వ్యక్తిగత ద్వేషం తమ ఉద్దేశం కాదనే అన్ని వివరాలనూ మీడియా ముందు ఉంచామని తెలిపారు. జలవనరుల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో దాదాపు రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం మేడిగడ్డ కుంగిపోయే ప్రమాదంలో పడింది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగాన్ని దృష్టిలో పెట్టు–కొని న్యాయ విచారణ కోసం జస్టిస్ పీసీ ఘోష్‌ను నియమించాం. ఘోష్ కమిషన్ అందరితో మాట్లాడి ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. ఇందులో రాజకీయ ఆరోపణలు లేవు. ఇది ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టు కాదు.. స్వతంత్ర న్యాయ విచారణ కమిషన్ ఇచ్చిన రిపోర్టు. కాళేశ్వరం నిర్మాణం, నిర్వహణ అవకతవకలు అన్నింటికీ బాధ్యుడు, జవాబుదారీ అప్పటి సీఎం కేసీఆరే అని నివేదికలో పేర్కొన్నారు. నిపుణుల కమిటీ– సూచనలకు కాకుండా సొంత నిర్ణయంతోనే మేడిగడ్డ వద్ద బ్యారేజీని నిర్మించారు. రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ఆరోపించారు. కాళేశ్వరం అవకతవకలపై విచారణ చేయిస్తామని మేనిఫెస్టోలో చెప్పామని, కమిషన్ ఛైర్మన్‌గా వ్యవహరించిన పీసీ ఘోష్ నిబద్ధత ఉన్న వ్యక్తి అని రేవంత్ చెప్పారు. కేసీఆర్, హరీష్ రావు సహా అనేక మందిని ఘోష్ విచారించారని, 16 నెలల విచారణ తరువాత 665 పేజీల నివేదిక ఇచ్చారని సీఎం తెలిపారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని..అలా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వారి హయాంలోనే కూలిపోయిందని సీఎం విమర్శించారు. వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రాణహిత చేవెళ్లను ప్రారంభించారని, రీడిజైనింగ్ పేరుతో కేసీఆర్ డిజైన్లను మార్చారని ఆరోపించారు. ప్రాజెక్ట్ నిర్మించిన మూడేళ్ల లోపే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని సీఎం గుర్తు చేశారు. అన్నారం, సుందిళ్లలో కూడా లోపాలున్నాయని రిపోర్ట్ ఇచ్చిందని సీఎం రేవంత్ చెప్పారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, త్వరలోనే అసెంబ్లీకి నివేదికను రిపోర్ట్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అన్ని పార్టీల సూచనలు, అభిప్రాయాలు తీసుకుంటామని సీఎం తెలిపారు. అందరి ఆమోదం మేరకు ఏం చేయాలో నిర్ణయిస్తామని రేవంత్ చెప్పారు. ప్రజాప్రతినిధులకు కమిషన్ నివేదిక ఇస్తామని, అందరూ స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పొచ్చని సీఎం రేవంత్ వెల్లడించారు. ఎవరి పైనా వ్యక్తిగత ద్వేషంతో నిర్ణయాలు తీసుకోవడం లేదని, కమిషన్ రిపోర్ట్‌పై ఎవరు ఏ రకంగా మాట్లాడతారనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# 31 మంది విద్యార్థినులకి అస్వస్థత







**చిట్యాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 16 మంది విద్యార్థినులు**

**మొగుళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న 15 మంది విద్యార్థినులు**

**ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా విషయాన్నీ బయటకి రాకుండా చర్యలు తీసుకున్న ప్రిన్సిపాల్, వార్డెన్**

**బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్వి నాయకులు**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా (చిట్యాల) జై భీమ్ న్యూస్**

భూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్ళపల్లి మండలం, కొరికిశాల గ్రామంలోని కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఉదయం పురుగులతో కూడిన కిచిడి పెట్టడంతో 31 మంది బాలికలకు అస్వస్థత కాగా 15 మంది విద్యార్థినులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, 16 మంది విద్యార్థినులు చిట్యాల సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఫోన్లో డ్యూటీ డాక్టర్ తో మాట్లాడి పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు విద్యార్థినులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం ఉదయం విద్యార్థినులకు పెట్టిన ఆల్పాహారం(కిచిడి)లో పురుగులు వచ్చిన ఆహారం పెట్టడంతో విద్యార్థులకు వాంతులు,వీరేచనాలు, కడుపు నొప్పితో బాధపడుతున్న వారిని ఉదయం చిట్యాలలో సోమవారం ఎమ్మెల్యే ప్రోగ్రామ్ ఉందని వారిని హాస్టల్ లోనే ఉంచి ప్రథమ చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో మొగుళ్ళపల్లి దావఖానా, చిట్యాల దావఖాన కు తరలించి వైద్య సేవలు అందించడం జరుగుతుంది. ఎమ్మెల్యే ప్రోగ్రామ్ ఉందని విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడటం దారుణమైన చర్య అని. విద్యా సంవత్సరం ప్రారంభమైన ఇప్పటి వరకు కనీసం జిల్లా కలెక్టర్ కానీ, ఎమ్మెల్యే కానీ కనీసం రివ్యూ మీటింగ్ తీసుకోకపోవడం విధ్యా వ్యవస్థను కుంటుపటించడమే అని అన్నారు. విషయం తెలుసుకున్న మా మొగుళ్ళపల్లి మాజీ జడ్పీటీసీ విద్యార్థుల వద్దకు వెళ్తే కాంగ్రెస్ నాయకులు దౌర్జన్యంగా కొట్టడానికి వస్తే కాంగ్రెస్ నాయకులను వదిలేసి మా మాజీ జడ్పీటీసీ, కొరికిశాల సర్పంచ్, మా బిఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. విద్యార్థుల ప్రాణాలతో చేలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన పరిపాలన ప్రజలు గమనిస్తున్నారు అని అన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా స్కూల్ ప్రిన్సిపాల్, హాస్టల్ వార్డెన్, కుకింగ్ కాంట్రాక్టర్, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ని డిమాండ్ చేశారు. అనంతరం హాస్పిటల్ ఆవరణలో నిరసన తెలిపారు.

# అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

**అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ**

**మహబూబాబాద్, జై భీమ్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో పాలు జిల్లాలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగను మహబూబాబాద్ టౌన్ పోలీసులు పట్టుకున్నారు వివరాల్లోకి వెళితే రాజమహేంద్రవరం కు చెందిన గొర్రెల చిన్న బాబు అనే వ్యక్తిని మహబూబాబాద్ టౌన్ ఎస్ఐ శివ తమ సిబ్బందితో కలిసి నర్సంపేట బైపాస్ లో వాహన తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా ద్విచక్ర వాహనంపై వస్తున్న చిన్న బాబు ని అదుపులోకి తీసుకొని విచారణ చేయగా గతంలో చేసిన నేరాలను ఒప్పుకోవడం జరిగింది నిందితుని దగ్గర నుండి ద్విచక్ర వాహనం మరియు బంగారు ఆభరణాలు స్వాధీన పరుచుకుని కోర్టులో హాజరు పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాద్ డిఎస్పి తిరుపతిరావు సీఐలు శరవయ్య అతి రామ్ నాయక్ ఎస్ఐ ప్రశాంత్ బాబు తమ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డికి ఓ సిటీ సమస్యలపై వినతి పత్రం అందజేత

**హన్మకొండ, జిల్లా జై భీమ్ న్యూస్**

వరంగల్ ఓ-సిటీలో నిత్యం లారీలు, బస్సుల అక్రమ పార్కింగ్ మరియు దుమ్ము, వ్యర్థ పదార్థాలను డంపింగ్ చేస్తున్నారని ఈరోజు వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని కాలనీ కమిటీ సభ్యులు కలిసి వారి సమస్యల గురించి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారి సమస్యలను తెలుపుతూ.. గత కొన్ని రోజులుగా దాదాపు 100 లారీలకు పైగా, ప్రైవేట్ ట్రావెల్ బస్సులు మరియు భారీ వాహనాలను నివాస వినియోగం కోసం నిర్మించున్న కాలనిలో మరియు హనుమాన్ ఆలయం ముందు క్రమం తప్పకుండా నిలుపుతున్నారని, ఈ అనధికార పార్కింగ్ వలన నివాసితులకు వాయు, సౌండ్ కాలుష్యం, చట్టవిరుద్ధ కార్యకలాపాలు, ప్రజలకు ఇబ్బంది, ప్రమాదాలు, ట్రాఫిక్ అడ్డంకులు వంటి అనేక సమస్యలు తలెత్తుతున్నాయని వారి ఆవేదనను వ్యక్తం చేశారు. వాహన యజమానులకు ఎన్ని సార్లు చెప్పిన వినటం లేదని, అందువల్ల నివాస కాలనీలలో లారీలు మరియు బస్సుల పార్కింగ్ చేయకుండా కూడా తరపున వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే నిత్యం పర్యవేక్షించడానికి అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలను విన్న కుడా చైర్మన్ సానుకూలంగా స్పందించి తప్పకుండ చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.



## పేద ప్రజలందరికీ గూడు, నీడ కల్పించడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం







**ఇందిరమ్మ రాజ్యంలో పేదవారి సొంత ఇంటి కల నెరవేరబోతుంది..**
**ఇల్లు మంజూరు లబ్ధిదారులందరూ దసరా, దీపావళి నాటికీ గృహ ప్రవేశం చేయాలి...**
**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఎంపిక సహకరించిన గ్రామ, డివిజన్/మండల నాయకులకు, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు...**
**లబ్ధిదారులు, దళారులకు డబ్బులు ఇచ్చినట్టు తెలిస్తే ఇల్లు రద్దు చేసి డబ్బులు తీసుకున్న వారిని జైలుకు పంపిస్తా...**
**ఇల్లు వారిని వారెవరు అధైర్య పడొద్దనీ ఇది నిరంతర ప్రక్రియ అర్హులైన ప్రతీ ఒక్కరికి దశల వారిగా ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తాం..**
**నేరుగా లబ్ధిదారుల ఖాతాలో 4విడతలలో 5లక్షలు రూపాయల నగదు జమ అవుతాయి...**
**సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకువెళ్లి పట్టాలు ఇచ్చే విధంగా కృషి చేస్తానుఅన్నారు..**
**నా గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ కడుపులో పెట్టుకొని చూసుకుంటా..**
**అందరం కలిసి కట్టుగా పని చేద్దాం పార్టీని బలోపేతం చేసుకుందాం పార్టీకి, నాకు సమర్థవంతమైన నాయకత్వం కావాలి...**

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల స్వంత ఇంటి కల సాకారం అవుతుందని గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు అన్నారు. పేదవారి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తున్న తరుణంలో నేడు హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని గంటూరుపల్లె గ్రామంలోనీ అర్హులైన 11 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కెఆర్ నాగరాజు.. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల లోకబోయిన జ్యోతి - రాజుకుమార్ భూమిపూజ ముగ్గుపోసే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులను ఆశీర్వదించి నిర్ణీత కాల వ్యవధిలో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలిపిన ఎమ్మెల్యే నాగరాజు.. తదనంతరం శిధిలావస్థలో ఉన్న గ్రామపంచాయతీ భవనాన్ని పరిశీలించి నూతన భవనాన్ని మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా గ్రామంలో త్రాగునీరు సమస్య తీర్చడం కోసం బాల వికాస సంస్థ వారితో మాట్లాడి ఏర్పాటు చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 22వేల 500కోట్లతో 4లక్షల 50వెల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. అందులో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో 175కోట్లతో 3వేల 500ఇల్లు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. ఇందులో ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున 4 విడతలలో నేరుగా లబ్ధిదారు ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు. అధికారులు డివిజన్/గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంట పెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారాని అన్నారు. నియోజకవర్గంలో మొత్తం 20వేల దరఖాస్తులు వస్తే 8వేల మందిని అర్హులుగా గుర్తించారాని తెలిపారు. అయితే అందరికీ ఒకేసారి ఇల్లు రావని, మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్యపడవద్దని అర్హులైన వారికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరైనా డబ్బులు ఇచ్చనట్లు తెలిస్తే ఇల్లు రద్దు చేసి డబ్బులు తీసుకున్న వారిని కచ్చితంగా జైలు పంపిస్తా అన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పపాలనలో ఇప్పుడు ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలనే సంకల్పంతో పని చేస్తున్నని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో ఏక కాకంలో 21 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహిస్తూ క్వింటాకు 500 బోనస్, రైతు భరోసా, మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా కొనసాగిస్తుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై 8లక్షల కోట్ల అప్పు ఉన్నా వాటికీ మిత్తిలు, వాయిదాలు చెల్లిస్తూ, ఇటు సంక్షేమ పథకాలను అటు అభివృద్ధి పనులను కొనసాగిస్తోందని దీనిని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. పేదవారు ఇల్లు కట్టుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధంగా ఇసుక పాలసీ తీసుకుని వచ్చి ప్రభుత్వం రవాణా ఖర్చు తో లబ్ధిదారులకు ఇసుక అందించే విధంగా కృషి చేస్తుంది అన్నారు. అదేవిధంగా లబ్ధిదారులందరూ నిర్ణీత కాల వ్యవధిలో ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని తమ సొంతింటి కలను సహకారం చేసుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు లబ్ధిదారులకు సూచించారు. నా వర్ధన్నపేట నియోజకవర్గం దళిత నియోజకవర్గం అని అంతా దళితులు, నిరుపేదలు ఉంటారు అని సీఎం రేవంత్ రెడ్డి, దృష్టికి తీసుకెళ్లగా వారు సుముఖంగా వ్యక్తం చేసి 1000 నుంచి 1500 ఇల్లు ఇచ్చాను అని హామీ ఇచ్చారు అని అన్నారు. అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య తెలియజేసే సత్వరమే స్పందించి త్వరితగతన మీ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెసు సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హాసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు చాణక్యరెడ్డి, మాధవి రెడ్డి మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆసియన్ టైక్వాండో ఛాంపియన్‌షిప్ 2025లో కృష్ణ వేణికి కాంస్య పతకం

**కాకతీయ విశ్వవిద్యాలయం ఘన సన్మానంల**

**జై భీమ్ న్యూస్ కే. యూ క్యాంపస్**

కాకతీయ విశ్వవిద్యాలయం కామర్స్ విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థిని మాచర్ల కృష్ణ వేణి మలేషియాలో జూలై 30 నుంచి 31 తేదీల మధ్య నిర్వహించిన ఆసియన్ టైక్వాండో ఛాంపియన్‌షిప్ %-% 2025పోటీలలో భారతదేశం తరపున పాల్గొని కాంస్య పతకాన్నిసాధించింది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం కలిసి ఆమెను శాలువా, జ్ఞాపిక అందించి ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. అమరావేణి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జే. కృష్ణవేణి, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య, విశ్వవిద్యాలయ దివ్యాంగ సెల్ సంచాలకులు డాక్టర్ ఎ. రాజు, కృష్ణ వేణిని అభినందించారు. గతంలోనూ కృష్ణ వేణి డిసెంబర్ 2024 మరియు మార్చి 2025 లో కంబోడియా లో జరిగిన పారా ఒలింపిక్స్ లో భారతదేశం తరపున పాల్గొని ఒక కాంస్య పతకం మరియు ఒక బంగారు పతకాన్ని గెలుచుకొని విశిష్ట కీర్తి సాధించింది. కృష్ణ వేణి యొక్క ఈ ఘనత విశ్వవిద్యాలయానికి గర్వకారణం కాగా, ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుంది.



## కుటుంబ సమేతంగా వేయి స్తంభాల గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నాయిని





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పవిత్ర శ్రావణ మాసం సందర్భంగా, సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని నీలిమ రాజేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా హనుమకొండలోని చారిత్రాత్మక వేయి స్తంభాల రుద్రేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు శ్రీ రుద్రేశ్వర స్వామివారికి ప్రత్యేక అభిషేక సేవలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు కోరుతూ, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి సమృద్ధులు కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేకంగా స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందించారు.

## విద్యాసంస్థల్లో కౌన్సెలర్లుగా సోషల్ వర్కర్లను నియమించండి

**విద్యార్థుల ఆత్మహత్యలు నివారించండి**
**హనుమకొండ కలెక్టర్‌కు సోషల్ వర్క్ అభ్యర్థుల వినతిపత్రం**



**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

మానసిక ఆందోళన కారణంగా కొన్నేళ్లుగా విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని, వీటిని అరికట్టేందుకు అన్ని విద్యాసంస్థల్లో తమను కౌన్సెలర్లుగా నియమించాలని కోరుతూ హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో తెలంగాణ సోషల్ వర్క్ అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీలో చదువుతున్న ఎంతో మంది విద్యార్థులు కొందరు పరీక్షలకు సంబంధించిన ఒత్తిడి, కుటుంబంలో సమస్యలు, తల్లిదండ్రులు తమ ఇష్టానికి విరుద్ధంగా చదివించడం, చదువంటే ఇష్టం లేకపోవడం, కొంతమంది ఉపాధ్యాయులు, సీనియర్ విద్యార్థుల వేధింపుల్లాంటి అనేక కారణాలతో మానసికంగా కుంగుబాటుకు గురై ఆత్మహత్యకు పాల్పడుతున్నారని గుర్తు చేశారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని కాపాడాలని, ఒత్తిడికిలోనై బలవన్మరణాలకు పాల్పడకుండ నివారించాలని ప్రభుత్వాన్ని కోరారు. అందుకే 100 మంది విద్యార్థులున్న ప్రతి విద్యాసంస్థ తప్పనిసరిగా క్వాలిఫైడ్ కౌన్సెలర్ లేదా సోషల్ వర్కర్ ను నియమించాలని జూలై 25న సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిందని, ఆ ఆదేశాలను వెంటనే రాష్ట్రంలోనూ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల్లో మనోధైర్యం నింపేందుకు, మానసిక ఆందోళన నుంచి బయటపడేసేందుకు ప్రాక్టికల్ గా కౌన్సెలింగ్ ఇచ్చేవిధంగా మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ (ఎం.ఎస్. డబ్ల్యూ,) ల కోర్సులో భాగంగా శిక్షణ పొందిన అభ్యర్థులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నారని, వారిని విద్యాసంస్థల్లో మెంటల్ హెల్త్ కౌన్సెలర్లుగా నియమించి ఉపాధి అవకాశం కల్పించాలన్నారు. కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన వారిలో తెలంగాణ సోషల్ వర్క్ అసోసియేషన్ సభ్యులు మాలవత్ తిరుపతి, చట్ల సతీష్, మంద నరేష్,కిరణ్ కుమార్, చంద్రశేఖర్, చరణ్ ఉన్నారు.

## వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజల్లో విస్తృత అవగాహన

**ఏలూరు,ఆగస్ట్4(జై భీమ్ న్యూస్):**

వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు విస్తృత అవగాహన కలిగించేందుకు ప్రతీ నెల 5వ తేదీన జిల్లాలోని అన్ని సచివాలయాలు పరిధిలో ర్యాలీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం ఏలూరు కలెక్టరేట్ నుండి వాట్సాప్ గవర్నెన్స్, పీ4, హర్ ఘర్ తిరంగా, తదితర కార్యక్రమాలపై అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ లో వాట్సాప్ గవర్నెన్స్ ను తీసుకురావడం జరిగిందని, 9552300009 ఫోన్ నెంబర్ ద్వారా 570 లకు పైగా సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రజలు వాట్సాప్ గవర్నెన్స్ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ ను ప్రజలందరికీ తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# అభివృద్ధి కమిటీ చైతన్యంతోనే కాలనీ అభివృద్ధి




## బురద మడుగు నుండి ఆకుపచ్చ కాలనీగా కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు డాక్టర్ నల్లాని శ్రీనివాస్

**జై భీమ్ న్యూస్, హనుమకొండ**

వడ్డేపల్లి పరిధిలోని వంద ఫీట్ల రోడ్డులో ఉన్న ఎస్.డి.డి కాలనీ కమ్యూనిటీ పార్క్ ప్రాంగణంలో అభివృద్ధి కమిటీ కీలక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు డాక్టర్ నల్లాని శ్రీనివాస్ మాట్లాడుతూ 1992లోనే శ్యామల దుర్గాదాస్ కుటుంబం పేరుతో కాలనీకి పేరు పెట్టినప్పటికీ, వారి నుండి కాలనీ అభివృద్ధికి కనీస సహకారం లభించలేదని "ఒక కాలనీ పేరు పరంగా గుర్తింపు పొందడం కన్నా, వ్యక్తిగత పరిచయాలతో చొరవ చైతన్యంతోనే అభివృద్ధిలో ముందడుగు వేయడం జరిగిందని గత ముప్పై సంవత్సరాల్లో అభివృద్ధి చిహ్నం లేని ఈ కాలనీకి ,ఈ ప్రాంతానికి, మేము కాలనీ వాసులము ఉమ్మడిగా భావ్య ప్రపంచానికి శ్యామల దుర్గా దాస్ పేరుకు "కొత్త శ్వాస అందించాలని." నల్లాని శ్రీనివాస్ అన్నారు. కాలనీలో శ్యామల దుర్గా దాస్ కుటుంబీకులుకు చెందిన ప్లాట్లు కూడా చాలా ఉన్నాయి వారు ఏనాడు కాలనీ అభివృద్ధికి సహకరించక పోవడమే కాకుండా కాళీ ప్లాట్ల వల్ల పిచ్చి చెట్లు ఏపుగా పెరగడంతో అందులో విషపురుగులకు అడ్డగా మారింది, వీటివల్ల అనేక పర్యవసనాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి డాక్టర్ నల్లాని శ్రీనివాస్ పేర్కొన్నారు. గత ఐదేళ్లలో అనేక పర్యవసనాలు ఏర్పడిన ఎదుర్కొని,నిలదొక్కుకొని అభివృద్ధి కోణంలో అనేక మంది రాజకీయ నాయకుల, ఐఏఎస్ ఆఫీసర్స్ ఇతర ప్రభుత్వ విభాగాల అధికారుల సహాయ సహకారంతో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, కమ్యూనిటీ పార్కు, కరెంట్ పోల్స్, ఎల్ఈడి స్ట్రీట్,మిషన్ భగీరథ డ్రింకింగ్ వాటర్ పైప్లైన్ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం కాకుండా బురద మడుగు నుండి ఆకుపచ్చ కాలనీగా అభివృద్ధి చేయడం జరిగిందని డాక్టర్ నల్లాని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్.డి.డి కాలనీ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షుడు పోన్నోజు వీర బ్రహ్మాచారి,ఎస్.డి.డి కోశాధికారి గూడూరు రవీందర్ రెడ్డి, ఎస్.డి.డి కాలనీ సంయుక్తిక కార్యదర్శి రొయ్యల సత్యం,ఎస్.డి.డి కాలనీ ఉపాధ్యక్షుడు తంగళ్ళపల్లి శంకరాచారి, కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు కటకం శివప్రసాద్, నల్ల ప్రసాద్, రాంపల్లి రాజప్రభు, చెన్నూరి బాపురావు, అబ్బ బుచ్చిరెడ్డి, వనం రమేష్, బండి లక్ష్మయ్య, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐ. ఐ. ఎం) ఏర్పాటుపై కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలని లోక్ సభలో గళమెత్తిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**జై భీమ్ న్యూస్, న్యూఢిల్లీ**

తెలంగాణ రాష్ట్రంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐ. ఐ. ఎం.) ఏర్పాటుపై కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య డిమాండ్ చేశారు. దేశంలో ఐ.ఐ. ఎం. లేకపోయిన ఏకైక రాష్ట్రం తెలంగాణనే అని ఎంపీ గుర్తు చేశారు. లోక్‌సభ వర్షాకాల సమావేశాల్లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఈ అంశాన్ని ప్రస్తావించారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐ. ఐ.ఎం. కు అవసరమైన భూమి, మౌలిక వసతులు సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. "హైదరాబాద్‌లో ఇప్పటికే ఐ.ఎస్. బి, ఐ. ఐ.టీ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు ఉన్నాయన్నారు..రాష్ట్రంలో ఐ. ఐ. ఎం. ఏర్పాటుకు అనువైన వాతావరణం ఉందని ఎంపీ పేర్కొన్నారు. వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రశ్నకు కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి డాక్టర్ సుకాంత మజుందార్ స్పందిస్తూ.. ప్రస్తుతం హైదరాబాదులో ఐ.ఐ. ఎం. స్థాపనకు ఎటువంటి ప్రతిపాదన కేంద్రం వద్ద పరిశీలనలో లేదని చెప్పారు. దేశంలో ఇప్పటికే 21 ఐ. ఐ.ఎం.లు ఉన్నాయని వివరించారు. కేంద్రం స్పందనపై వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్య అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని యువతకు మంచి మేనేజ్‌మెంట్ విద్య అవసరంఉందన్నారు. కేంద్రం ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం శక్తివంతమైన వృద్ధిని కొనసాగించడానికి, పరిశ్రమ, ఆర్థిక వ్యవస్థకు అనుగుణంగా పెరుగుతున్న డిమాండ్ ను తీర్చడానికి నాణ్యమైన మానవ వనరుల అవసరం కీలకంగా మారిందన్నారు. ఇండస్ట్రియల్, ఇన్నోవేషన్, స్టార్ట్ అప్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి వాటి డిమాండ్ లను తీర్చేందుకు తెలంగాణ రాష్ట్రంలో ఐ.ఐ.ఎం ఏర్పాటు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పునరాలోచించి తెలంగాణ రాష్ట్రానికి తప్పనిసరి ఐ.ఐ.ఎం.మంజూరు చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014, సెక్షన్ 93 ప్రకారం అపాయింటెడ్ డే నుంచి 10 ఏళ్ల వ్యవధిలో వారసత్వ రాష్ట్రాల పురోగతి, స్థిరమైన అభివృద్ధి కోసం షెడ్యూల్ 13లో పేర్కొన్న విధంగా తెలంగాణలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)ను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.



# పోక్సో కేసులో కొరియోగ్రాఫర్ బాలకృష్ణ అరెస్ట్



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

బాలికపై లైంగిక వేధింపుల కేసులో టాలీవుడ్ కొరియోగ్రాఫర్ అరెస్ట్ అయ్యాడు. బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ ఢీ షో డ్యాన్సర్, కొరియోగ్రాఫర్ బాలకృష్ణ మాస్టర్‌పై గచ్చిబౌలి పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి, అరెస్ట్ చేశారు. కుబుంబ కలహాలతో మొదటి భర్తతో విడిపోయిన ఓ మహిళను బాలకృష్ణ గతేడాది జులై 7న రెండో వివాహం చేసుకున్నాడు. సదరు మహిళకు 10వ తరగతి చదువుతున్న కుమార్తె (14) ఉంది. ముగ్గురు కలిసి గచ్చిబౌలిలోని ఒకే ఇంట్లో నివాసం ఉంటున్నారు. కొంతకాలంగా బాలకృష్ణ మాస్టర్ తన మైనర్ కుమార్తె పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తుండడంతో సదరు మహిళ జులై 9న గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు అతనిపై పోక్సో కేసు నమోదు చేశారు. తనపై కేసు నమోదు కాగానే నిందితుడు పరారయ్యాడు. దీంతో అతని కోసం గాలించిన పోలీసులు.. బెంగళూరులోని తన అన్న వద్దకు వెళ్లాడని తెలుసుకొని, అతన్ని అరెస్ట్ చేసి కంది జైలుకు తరలించారు. కాగా, గతంలో పలువురు యువతులు, మహిళలను బాలకృష్ణ మోసం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

# రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్‌లో బంగారు పతకం సాధించిన సింబాకు సీపీ అభినందనలు

### రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పోలీస్ డాగ్‌గా రామగుండం పోలీస్ కమీషనరేట్ నార్కోటిక్ డాగ్ గా సింబా ఎంపిక



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

మమునూరు పిటిసిలో జరిగిన తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్ లో కాళేశ్వరం జోన్ నుండి నార్కోటిక్ డాగ్ విభాగం పోటీలో పాల్గొనీ గంజాయి, మత్తు పదార్థాలను గుర్తించడం లో పోలీసు జాగిలం సింబా, డాగ్ హ్యాండ్లర్ ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎం. వేణుగోపాల్ కృష్ణ గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. అదేవిదంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పోలీస్ డాగ్ గా సింబా ఎంపిక కావడం జరిగింది. సోమవారం రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తమ కార్యాలయంలో నార్కోటిక్ డాగ్ సింబా, డాగ్ హాండ్లర్ ను అభినందనచడం జరిగింది. 2026 సంవత్సరం ఫిబ్రవరిలో పూణేలో జరిగే నేషనల్ పోలీసు డ్యూటీ మీట్ లో పాల్గొని మరిన్ని పతకాలు సాధించాలని తెలంగాణ రాష్ట్రానికి, రామగుండం పోలీస్ కమీషనరేట్ కి మంచి పేరు తీసుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్ ఐపీఎస్, పెద్దపల్లి డిసిపి పి. కరుణాకర్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ ఏఆర్ ఏసిపి ప్రతాప్, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, వామనమూర్తి సంపత్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# కేయు ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్‌లో బీవోఎస్ ఇష్టారాజ్యం

**జై భీమ్ న్యూస్, కే. యూ క్యాంపస్**

కాకతీయ యూనివర్సిటీలోని డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ హవా కొనసాగుతుంది యూనివర్సిటీ పరిధిలో వ్యాయమ విద్య కళాశాలలు మొత్తంగా మూడు కళాశాలలు అందులో యూసీపీఈ కేయు క్యాంపస్, యూసీపీఈ ఖమ్మంలో మరియు విసిపిఈ వాగ్దేవి లో ఉండగా ఈ కళాశాలలలో జరిగే ప్రాక్టికల్ ఎగ్జామ్స్ కి సంబంధిచి వ్యాయమ విద్య కళాశాలలలో బోధించే అసిస్టెంట్ ప్రొఫెసర్ లెక్చరర్లని వారిని కాకుండా ఎలాంటి బోధన చేయని ఆయన చెప్పినట్లు వినే వారిని ఫిసికల్ డైరెక్టర్స్ ని ఎక్స్టర్నల్ ఎగ్జామిరర్స్ పంపడంతో ఆంతర్యం ఏమిటో అంతుచిక్కని వ్యవహారం వ్యాయమ విద్య కళాశాలలలో బోధన చేస్తున్న వాళ్ళు ఉన్నప్పటికీ రూల్స్ బ్రేక్ చేసి మీరు బయటి వ్యక్తులతో ఎక్స్టర్నల్ ప్రాక్టికల్స్ ఎగ్జామ్స్ నిర్వహించడం ఏమిటని అడిగితే నన్ను అడిగే స్థాయి మీది కాదు నేను చెప్పింది మీరు చేయాలి నేను పంపితేనే మీరు వెళ్ళాలి నాయిష్టం అని మాట్లాడం అదే విధంగా కాలేజీ కి సంబంధించిన కొన్ని విషయాలలో ఆయనకి నచ్చిన విధంగా వ్యవహరించే తీరు పై కూడా అందరూ వ్యతిరేకిస్తున్నారు అసలు బయట వ్యక్తికి బీవోఎస్ కాకుండా మన యూనివర్సిటీ వాళ్ళకి బీవోఎస్ ఇవ్వాలని ఎక్స్టర్నల్ ఎగ్జామిరర్స్ గా వ్యాయమ విద్య కళాశాలలలో పనిచేసే వారిని పంపి విద్యార్థులకు న్యాయం చేయాలని యూనివర్సిటీ అధికాలు ఇప్పటికైనా సరియైన నిర్ణయం తీసుకొని ఆయన్ని తొలగించి అందరికి న్యాయం చేయాలని అందరూ కోరుకొంటున్నారు.

# అధికారులు ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం
### కొండు బానేష్ సిపిఐ తాండూర్ మండల కార్యదర్శి



**మంచిర్యాల జిల్లా జై భీమ్ న్యూస్**

తాండూర్ మండలంలోని బలాన్ పూర్ గ్రామంలో సుమారు 150 మంది జనాభా కలిగిన ఆదివాసి గిరిజన నివసిస్తున్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఆ గ్రామాన్ని ఎవరు పట్టించుకోవడం లేదు 2002 వరకు ఆ గ్రామంలో పాఠశాల ఉండేది పాఠశాల భవనము లేకపోవడం వలన ఒక మర్రిచెట్టు క్రింద పాటాలు నేర్చుకునే వారు భవనము లేకపోవడం వలన అక్కడ పాఠశాలను మూసివేశారు. అప్పటినుండి ఇప్పటివరకు ఆ గ్రామంలో పాఠశాల అంగన్వాడి సెంటర్ లేదు చదువుకోవాలని ఆసక్తి ఉన్న కొంతమంది పిల్లలు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న రేచిని గ్రామపంచాయతీ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల వెళ్లి చదువుకుంటున్నారు కొంతమంది విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు చేనుకు వెళుతున్నారు. కొంతమంది ఇంటి వద్దనే మరికొందరు గురుకులాల్లో చదువుకుంటున్నారు. 20 మంది విద్యార్థులు ఉన్న పాటశాల లేకపోవడం కనీసం అంగన్వాడి సెంటర్ కూడా లేదు అంటే అధికారులు ప్రజాప్రతినిధులు పని విధానం ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని పాఠశాల మంజూరు చేయాలని తరగతులు ప్రారంభించాలని ఆయన కోరారు.

# కే.యూ రిజిస్ట్రార్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చిన సి.ఐ.టీ.యూ యూనియన్ బాధ్యులు



**జై భీమ్ న్యూస్ కే. యూ క్యాంపస్**

కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్‌కి సి.ఐ.టి.యు.యూనియన్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల మీద వినతి పత్రం ఇచ్చి సమస్యల మీద మాట్లాడడం జరిగింది.రిజిస్టర్ వారి పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. సీఐటీయూ యూనియన్ కలిసిన వారిలో అధ్యక్షులు రామచందర్ ప్రధాన కార్యదర్శి దేశిని రవికుమార్, అడ్వైజర్ కచ్చకాయల చిరంజీవి, ఎర్రెల్లి శోభన్ కుమార్, దామెర రణధీర్, మధు, కృష్ణ, శోభ తదితరులు కలవడం జరిగింది.

# హనుమకొండ ప్రజావాణి కార్యక్రమానికి 181 అర్జీలు



**హన్మకొండ జిల్లా, జై భీమ్ న్యూస్**

జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 181అర్జీలను అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, ప్రజలనుండి అర్జీలను స్వీకరించారు. ప్రజలు అందజేసిన అర్జీలపై కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు స్పందించి సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని అప్పటికప్పుడే జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను, హనుమకొండ పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కే. నారాయణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హన్మకొండ జిల్లా, జై భీమ్ న్యూస్**

రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక కార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ను వరంగల్ ఎన్ఐటి వద్ద హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక కార్యదర్శి అరవింద్ కుమార్ కు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మొక్కను అందించి స్వాగతం పలికారు.



## కే.యూ పరిపాలన భవనంలో ఆగస్టు 6న తెలంగాణ సిద్ధాంతకర్త డాక్టర్ కె. జయశంకర్ సార్ జయంతి

:వి.సి ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి

జై భీమ్ న్యూస్, కే.యూ క్యాంపస్

కాకతీయ యూనివర్సిటీ బి. సెల్ సంచాలకులు అద్వర్యం లో "డాక్టర్ కే. జయశంకర్ జయంతి" సందర్భంగా ఆగష్టు 6 వ తేది (బుధవారం) ఉదయం 10.30 నిమిషాలకు, విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణం లో పూలమాలలు వేసి నివాళులు అర్పించటం జరుగుతుంది అని రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి పాల్గొంటారని, ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొనాలని కోరారు.

## ఏషియన్ పారా తైక్వాండో ఛాంపియన్షిప్ కాంస్యం పథకం విజేతకు ఘన సన్మానం




జై భీమ్ న్యూస్ కే. యూ క్యాంపస్

కాకతీయ విశ్వవిద్యాలయంలోని ప్రభుత్వ పాలనా మరియు మానవ వనరుల విభాగం లో విభాగం ప్రొఫెసర్. పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇటీవల మలేషియా లో జరిగిన పదవ ఆసియన్ పారా తైక్వాండో ఛాంపియన షిప్ లో పాల్గొని కాంస్య పథకాన్ని సాధించిన కాకతీయ విశ్వవిద్యాలయం కామర్స్ పరిశోదక విద్యార్థి మాచర్ల కృష్ణవేణి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలన అధ్యాపకులు డా. చీకటి శ్రీను, డా. ఉమశంకర్, పరిశోధక విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కే యూ ఆడిటోరియం ప్రాంగణంలో ఆగస్టు 5న ప్లాంటేషన్ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం

జై భీమ్ న్యూస్, కే.యూ క్యాంపస్

కాకతీయ విశ్వవిద్యాలయ విశ్వవిద్యాలయ అవెన్యూ ప్లాంటేషన్, జాతీయ సేవా పథకం అద్వర్యం లో ఆగష్టు 5 (మంగళవారం) ఉదయం 10.00 గంటలకు, విశ్వవిద్యాలయ ఆడిటోరియం ప్రాంగణం లో ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహిస్తునట్టు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమానికి బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొనాలని కోరారు. 03. కాకతీయ విశ్వవిద్యాలయం, డాక్టర్ కే. జయశంకర్ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ అద్వర్యంలో ఆగష్టు 6 వ తేది (బుధవారం) 11.00 గంటలకు, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో, 13 వ స్మారక ఉపన్యాస కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమం లో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎకనామిక్స్ విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య డి. నరసింహ రెడ్డి, "డెవలప్మెంట్ డిస్పరిటీస్ అండ్ ది పెర్ఫార్మన్స్ అఫ్ ది సోషల్ సెక్టార్ ఇన్ ది సౌతేర్న్ స్టేట్స్ అఫ్ ఇండియా " అనే అంశం పై స్మారక ఉపన్యాసం చేస్తారని, ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అధ్యక్షత వహిస్తారని అయన అ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొనాలని కోరారు.

## పట్టణ ప్రాథమిక కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ అప్పయ్య

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య సోమవారం హనుమకొండలోని శాయంపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్నటువంటి ప్రాంతాలలో డ్రైడే కార్యక్రమం, ఏ.ఎన్.సి నమోదు ,ఎన్సిడి రీ స్క్రీనింగ్, పాటశాలలు, హాస్టల్లో నిర్వహిస్తున్న హెల్త్ క్యాంపులకు సంబంధించిన వివరాలను, ల్యాబ్ ఫార్మసీలను పరిశీలించడం జరిగింది. సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించడం జరిగింది. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అమలవుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై తెలుసు కోవడం జరిగింది. ఈ సందర్భంగా పీహెచ్ సి లో అవసరమైన మరమతుల గురించి జిల్లా వైద్యాధికారి దృష్టికి తీసుకురావడం జరిగింది. డాక్టర్ మౌనిక, డెమో అశోక్ రెడ్డి పాల్గొన్నారు.





# రాష్ట్ర ప్రభుత్వంలో విద్యారంగానికి అత్యధిక ప్రాముఖ్యత





ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ జిల్లా జై భీమ్ న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యధిక ప్రాముఖ్యత ఇస్తుందని ఇప్పుడు మన మొట్ట మొదటి ప్రాధాన్యత విద్యార్థులకు నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను అందించడం మాత్రమేనని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఇంచార్జ డిఈవో పింకేష్ కుమార్ లతో కలిసి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాసంస్థల ప్రగతిని ప్రిన్సిపాల్స్, స్పెషల్ ఆఫీసర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గంలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల పని తీరు, నిర్వహణ, పాఠశాలలో నెలకొన్న సమస్యలు, ఏర్పాటు చేయాల్సిన వసతులను ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ... నియోజకవర్గంలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలి. అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలో తప్పనిసరిగా సిసి కెమెరాలాను వెంటనే ఏర్పాటు చేయాలి. జఫర్ గడ్, స్టేషన్ ఘనపూర్ కేజీబీవి, మాడల్ స్కూల్స్ కి అప్రోచ్ రోడ్లను నిర్మాణం చేయాలి. హన్మకొండ హంటర్ రోడ్డులో ఉన్న ధర్మసాగర్ సోషల్ వెల్ఫేర్ పాఠశాలను వెంటనే వేరే భవనానికి మార్చాలి. అన్ని బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో వాటర్ హిటర్స్ ను ఏర్పాటు చేయాలి. అన్ని రెసిడెన్షియల్ పాఠశాల ఆవరణలో హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలి. విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం అందించాలి. వంట గదులను శుభ్రంగా ఉంచుకోవాలి, నాణ్యమైన కూరగాయలు, కోడి గుడ్లు, పప్పులు సరఫరా చేసుకోవాలి. విద్యార్థులకు అందించే భోజనం విషయంలో ఎక్కడా రాజీ పడవద్దు. ఎక్కడా కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకూడదు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. ఏ ఒక్క విద్యార్ధికి ఎలాంటి ఇబ్బంది కలుగకూడదు. ప్రతీ విద్యార్థి పై వ్యక్తిగత పర్యవేక్షణ ఉండాలి. విద్యార్థులకు మంచి ఆహ్లాదకర వాతావరణంలో నాణ్యమైన విద్యను అందించాలి. ప్రిన్సిపాల్స్ అందరూ మంచి ఫలితాలు సాధించాలి. పాఠశాలలో సమస్యల పరిష్కారానికి ప్రతీ మూడు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహించుకుందాం. ఈ సమావేశంలో హన్మకొండ జిల్లా డిఈఓ వాసంతి, ఎంఈఓలు, అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల స్పెషల్ ఆఫీసర్లు, ప్రిన్సిపాల్స్, ఇతర విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట కదంతొక్కిన జర్నలిస్టులు

ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ల ఫెడరేషన్ డిమాండ్స్ డేకు అనూహ్య స్పందన

14 డిమాండ్స్‌తో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ

ఆంధ్రప్రదేశ్ (విశాఖపట్నం) జై భీమ్ న్యూస్

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు విశాఖపట్నం జిల్లా ఫెడరేషన్ యూనిట్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్, ఏపీ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్లు సోమవారం కలెక్టరేట్ ఎదుట డిమాండ్ల సాధనకై నినాదాలు చేస్తూ కదం తొక్కారు. 14 డిమాండ్లపై జర్నలిస్టులు నినాదాలు చేశారు,, శాంతి యుత నిరసన ప్రదర్శన అనంతరం జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ఈనెల ఆరవ తేదీన జరుగనున్న మంత్రివర్గ సమావేశంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తీర్మానాలు చేసి ప్రభుత్వం ఆమోదించాలని కోరారు.ప్రధానంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు,అక్రిడేషన్లు, బీమా సదుపాయం,పింఛన్లు జారీ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ సమస్యలు గుర్తించి జర్నలిస్టు ల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని అలా కాని పక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు..ఇప్పటికే రాష్ట్ర మంత్రులకు జర్నలిస్టుల సమస్యలను విశాఖపట్నంలో వివరించామని శ్రీనుబాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా యూనిట్ అధ్యక్షులు పోతుమహంతి నారాయణ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఏసీ. బస్సుల్లో ప్రయాణించే సదుపాయం కల్పించాలని, ప్రమాద బీమా పథకం అమలు చేయాలని, సమాచార శాఖ అన్ని విధాలా జర్నలిస్టులకు సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ కు సమర్పించిన వినతి పత్రంలో ప్రధానంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, పింఛన్ సదుపాయం కల్పించాలని, రైల్వే పాసులు జారీ చేయాలని,జిల్లా స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని, అక్రిడేషన్ కమిటీల్లో జర్నలిస్టుల సంఘాలకు ప్రాతి నిధ్యం కల్పించాలని, జర్నలిస్టుల కోసం వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే ఎఫ్ జిల్లా కార్యదర్శి జి. శ్రీనివాస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఏ. సాంబశివరావు,ఆర్గనైజింగ్ సెక్రెటరీ పిఎస్ ప్రసాద్, ఉపాధ్యక్షులు బండారు శివప్రసాద్ ఎన్ రామకృష్ణ వై.రామకృష్ణ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు ఈరోతి ఈశ్వరరావు, కార్యదర్శి మదన్, త్రినాథ్, నాయుడు, ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శి నగేష్ బాబు, ఆనంద్,స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీఎస్ జగన్మోహన్, కోశాధికారి కేవీ శర్మ,సంయుక్త కార్యదర్శి బీ ప్రసాద్, కార్యనిర్వాహక సభ్యులు అరుణ్ భాస్కర్ (హరి), వీ గణేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.




# ఏడాదిలో దాదాపు 23 వేల కోట్లు కొట్టేశారు..

సైబర్ నేరస్థుల చేతివాటం

ఈ ఏడాది భారతీయులు రూ.1.2 లక్షల కోట్లు కోల్పోనున్నారని అంచనా

రోజురోజుకూ తెలివిమీరుతున్న సైబర్ నేరస్థులు

సోషల్ మీడియా వేదికల ద్వారా మోసాలు

| Platform | January 2024 | February 2024 | March 2024 |
|---|---|---|---|
| WhatsApp | 15355 | 13696 | 14746 |
| Telegram | 8462 | 6567 | 7651 |
| Instagram | 6708 | 5940 | 7152 |
| Facebook | 6525 | 7190 | 7051 |
| YouTube | 1591 | 1156 | 1135 |

Table: Number of complaints received by I4C in January-March 2024 (Source: I4C)

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

దేశంలో ఏటేటా సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డిజిటల్ స్కాంల బారిన పడి చాలామంది తమ కష్టార్జితాన్ని కోల్పోతున్నారని చెబుతున్నారు. ఒక్క 2024 లోనే సైబర్ నేరగాళ్లు భారతీయుల నుంచి రూ.22,842 కోట్లు కొట్టేశారని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నివేదిక వెల్లడించింది. ఆన్ లైన్ మోసాలకు ఈ ఏడాది భారతీయులు దాదాపు రూ.1.2 లక్షల కోట్లు కోల్పోనున్నారని ఇండియన్ సైబర్ క్రైమ్ కో ఆర్డినేషన్ సెంటర్ అంచనా వేసింది. డాటా లీడ్స్ సంస్థ నివేదిక ప్రకారం.. 2023లో ఆన్ లైన్ మోసాల బారిన పడి భారతీయులు రూ.7,465 కోట్లు కోల్పోయారు. 2022లో ఇలా కోల్పోయిన మొత్తం రూ.2,306 కోట్లు. సైబర్ మోసానికి గురయ్యామంటూ 2024లో పోలీసులను ఆశ్రయించిన వారి సంఖ్య దాదాపుగా 20 లక్షలు కాగా ఫిర్యాదు చేయని వారిని కూడా కలిపితే ఈ సంఖ్య మరింత ఎక్కువే ఉండొచ్చని నిపుణులు చెబుతున్నారు. ఏటేటా పెరిగిపోతున్న ఆన్ లైన్ మోసాలను చూస్తుంటే సైబర్ నేరస్థులు తెలివిమీరుతున్నారని తెలుస్తోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఒక మోసం విస్తృతంగా వ్యాపించి జనాలకు దానిపై అవగాహన పెరిగిందని గుర్తించిన వెంటనే కొత్తరకం మోసాన్ని తెరపైకి తీసుకొస్తున్నారని చెబుతున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ కొత్త కొత్త పద్ధతులలో మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు. యూపీఐ పేమెంట్లు అందుబాటులోకి వచ్చిన తర్వాత మూడేళ్లలోనే సైబర్ మోసాలు విపరీతంగా పెరిగిపోయాయని తెలిపారు. మెసేజ్ ల రూపంలో, వాట్సాప్ సందేశాల రూపంలో లింక్ లు పంపి బ్యాంకు ఖాతాలోని సొమ్మంతా ఊడ్చేయడం ఒక పద్ధతి కాగా, ఈ కామర్స్ వేదికల ఫేక్ సైట్లను సృష్టించి డబ్బులు కొట్టేయడం మరో పద్ధతి. ఆన్ లైన్ వేదికలపై ఆకర్షణీయమైన ప్రకటనలు గుప్పించి బోల్తా కొట్టించడంలో సైబర్ నేరస్థులు ఆరితేరారని నిపుణులు చెబుతున్నారు. ఖరీదైన వస్తువులను తక్కువ ధరకే అమ్ముతామంటూ ప్రలోభపెట్టి అందినకాడికి దోచేసి ఫోన్ స్విచ్ఛాఫ్ చేస్తుండడం సాధారణంగా మారిందని వివరించారు. గతేడాది తొలి మూడు నెలల కాలంలో వాట్సాప్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా సైబర్ నేరస్థులు వేలాదిమందిని ముంచేశారని ఓ నివేదిక వెల్లడించింది.

# కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇచ్చి తీరాల్సిందే






**బీసీ రిజర్వేషన్లు మూడు బిల్లులు పెట్టాలని మొదటి నుంచి డిమాండ్ చేసింది తెలంగాణ జాగృతి మాత్రమే**

జై భీమ్ న్యూస్ హైదరాబాద్

బీసీ రిజర్వేషన్ల కోసం రాష్ట్రంలో ఉన్న బీసీ బిడ్డలు అంతా ఏకంకావాలి. బీసీలకు హక్కులు వచ్చాకే స్థానికసంస్థల ఎన్నికలు జరపాలి. బీసీ రిజర్వేషన్ల కోసం తమిళనాడులో 9 సంవత్సరాలు స్థానికసంస్థల ఎన్నికలు జరగలేదు. తమిళనాడు పట్టుపట్టడంతోనే బీసీ రిజర్వేషన్లు సాధ్యం అయ్యాయి. రాజకీయ పార్టీలు ఏం మాట్లాడినా పట్టించుకోకుండా బీసీ రిజర్వేషన్ల సాధనకోసం బీసీలు ఏకం కావాలి. కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ చెప్పింది చెప్పినట్లు అమలు చేయాలి. బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీ జంతర్ మంతర్ లో సైతం దీక్షకు దిగుతాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే. గాంధీ చెప్పిన అహింసా మార్గంలోనే 42శాతం రిజర్వేషన్లు సాధిస్తాం.

**తెలంగాణా బీసీ బిల్.**

కేంద్రంపై నెపాన్ని నెట్టి కాంగ్రెస్ చేతులు దులుపుకోవాలని చూస్తుంది. రిజర్వేషన్లు రాష్ట్రానికి సంబంధించిన వ్యవహారమని బీజేపీ చెప్తుంది. ముస్లింలకు 10శాతం రిజర్వేషన్లు ప్రత్యేకంగా ఇస్తామని ప్రభుత్వం ప్రకటించాలి. బీసీ, ముస్లిం రిజర్వేషన్లు వేర్వేరుగా ఉండాలి. కేంద్రంలో ఉన్న బీజేపీ సంతకాలు పెట్టడం లేదని బీసీలను కాంగ్రెస్ మోసం చేయవద్దు. బీసీలకు హక్కులు వచ్చాకనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి.

# అఖిల భారత విద్యార్థి సమైక్య కే.జీ.బీ.వీ హాస్టల్ నూతన కమిటీ ఎన్నిక




**అఖిల భారత విద్యార్థి సమాఖ్య**

జై భీమ్ న్యూస్ హన్మకొండ

ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు కుక్కల కుమార్ అధ్యక్షతన హాసన్ పర్తి మండల కేంద్రంలోని కే.జీ.బీ.వీ హాస్టల్ లో ఏ.ఐ.ఎస్.ఎఫ్. విద్యార్థుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ విద్యార్థినిలు ఆత్మస్థైర్యంతో చదవాలని సమాజంలో ఒకప్పుడు ఇంటికి, వంటగదికే పరిమితమైన మహిళలు ప్రస్తుతం అన్ని రంగాలలో ముందున్నారని ఆటోరిక్ష నుంచి అంతరిక్షం వరకు దేశంలో ప్రపంచవ్యాప్తంగా మహిళలు ముందున్నారంటే కేవలం అది క్రమశిక్షణతో కూడిన చదువుతోటే సాధ్యం అవుతుందని అట్లాంటివి చదువును పట్టుదలతో చదివి తల్లిదండ్రుల కలలను సహకారం చేసి భవిష్యత్ భావి భారత నిర్మాణానికి అగ్రగామిగా నిలబడాలని చదువుతోపాటు విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు ఉద్యమించాలని వారికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బొజ్జ జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోను కావద్దని ధైర్య సాహసాలను పెంపొందించుకోవాలని చదువుతోపాటు సమాజంలో ప్రతి విషయంపై అవగాహనతో ఉండాలని పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను అవరోధించాలని జ్యోతి పిలుపునిచ్చారు. విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 28 మంది విద్యార్థినులతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హాస్టల్ అధ్యక్షురాలిగా కే. నికిత కార్యదర్శిగా కే. రాణి ఉపాధ్యక్షులుగా బి కల్పన, అలేఖ్య, పి కల్పన సహాయ కార్యదర్శులుగా ఎం ఆరాధ్య, బి. సావిత్రి, డి. సిరి చందన. కే. ప్రకృతి కార్యవర్గ సభ్యులుగా ఎల్ అలేఖ్య, భార్గవి, హన్సిక, విష్ణు ప్రియ, నిస్సి ఆరాధ్య , వర్షిత, కె రమ, ఏ అన్వేషణ లు ఎన్నికయ్యారు. కౌన్సిల్ సభ్యులుగా యం ప్రకృతి, బి హర్షిత, ఎల్ నిషిక, పి మౌనిక, ఎల్ ప్రవళిక, ఎస్.కె అమ్రిన్, వి కావ్య, పి లలిత, బి నందిని, ఎం ప్రియాంక, ఎన్,దీప్తి. వి పల్లవి, టి జ్యోతి, లతోపాటు తదితరులు ఎన్నికయ్యారు. ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్ కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

## పేదలకు వస్తువులను అందించే దయగల గోడ కార్యక్రమంలో పాలకుర్తి ప్రజానికం పాల్గొనాలి

**జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ మదార్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మేడారపు సుధాకర్**




జనగాం జిల్లా (పాలకుర్తి) జై భీమ్ న్యూస్

పాత వస్తువులు, వస్త్రాలు ఇళ్లల్లో నిరుపయోగంగా ఉన్న వాటిని సేకరించి వాటి అవసరం ఉన్న వారికి అందించే ఉద్దేశ్యంతో వాల్ ఆఫ్ కైండ్ నెస్ దయగల గోడ అనే కార్యక్రమం ద్వారా మహబూబాబాద్ జిల్లా వావిలాల గ్రామ వాస్తవ్యులు, వరంగల్, ఖమ్మం, హైదరాబాద్ తో పాటు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ పలు జిల్లాల్లో తన మిత్రుల ద్వారా నిర్వహిస్తున్న పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు మద్దెల రాజేష్ సహకారంతో పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో ఈ దయగల గోడను ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ మదార్, డాక్టర్ మేడారపు సుధాకర్ వస్త్రాలను అందించిన అనంతరం మాట్లాడుతూ పాలకుర్తి మండల కేంద్రంలో వాల్ ఆఫ్ కైండ్ నెస్ దయగల గోడను ఏర్పాటు చేయడం అభినందనీయమని, పాలకుర్తి పరిసర ప్రాంతాల్లో నిరుపయోగంగా ఉన్న తమ పాత వస్తువులు, వస్త్రాలను ప్రజలు ఈ ప్రాంతంలో ఇవ్వగలరని తద్వారా పేద ప్రజల అవసరాలు తీర్చిన వారిమి అవుతామని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జంపాల కృష్ణ, దామెర అశోక్, మహమ్మద్ హకీమ్, శోభన్, మధు తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లా పశ్చిమ నియోజకవర్గ నూతన

**ఎస్పీ అధ్యక్షులుగా రవి కిరణ్ నియామకం**

జై భీమ్, ఆగస్టు 4 హనుమకొండ



బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ సమక్షంలో బీఎస్పీ పార్టీలో చేరిన రవి కిరణ్ కు. పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర అధ్యక్షులు. మంద ప్రభాకర్ ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షులుగా నియమించడం జరిగిందని ఈ నియామకం సహకరించిన హనుమకొండ జిల్లా అధ్యక్షులు పస్కుల వినయ్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో బీఎస్పీ గెలుపే లక్ష్యంగా పార్టీని బలోపేతం చేస్తూ కమిటీల నిర్మాణం చేస్తారని ఆశిస్తూ,మీ నియామకం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు 42% శాతం బీ.సీ రిజర్వేషన్ల సాధన కోసం, ధర్నాచౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్ష చేస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత. బీ.సీ రిజర్వేషన్లపై కాంగ్రెస్, బిజెపి పార్టీలు నాటకాలు ఆడుతున్నాయి.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన సింగరేణి కాలరీస్ అంబులెన్స్ డ్రైవర్

జై భీమ్ న్యూస్ హన్మకొండ

హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు అశోక జంక్షన్ పరిసరాల్లో సోమవారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో సింగరేణి కాలేజిస్కు సంబంధించిన అంబులెన్స్ డ్రైవర్ ని ట్రాఫిక్ పోలీసులు పరీక్ష చేయగా, సదరు అంబులెన్స్ డ్రైవర్ సైతం మద్యం సేవించి వాహనం నడపటం తో ఒక్కసారిగా ట్రాఫిక్ పోలీసులు కంగుతిన్నారు. ప్రమాదం లో వున్న వారిలో చికిత్స కోసం హాస్పటల్ తరలించాల్సిన అంబులెన్సు డ్రైవర్ సూరపాక ప్రశాంత్ మద్యం సేవించి వేగంగా అంబులెన్సు నడపటం ద్వారా ఎన్ని రోడ్డు ప్రమాదాలు జరిగేవోని ఒక్కసారిసారిగా ట్రాఫిక్ పోలీసులు దీనితో అంబులెన్స్ డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ట్రాఫిక్ సి. ఐ సీతారెడ్డి తెలిపారు.




## ప్రజల విశ్వాసం పొందే విధంగా పనిచేయాలి బి జయశంకర్ భూపాలపల్లి ఎస్పి కిరణ్ ఖరే

భూపాలపల్లి, జై భీమ్ న్యూస్

విధి నిర్వహణలో ప్రజల విశ్వాసం పొందే విధంగా పోలీసు అధికారులు, సిబ్బంది పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీస్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించగా, జిల్లా నలుమూలల నుండి 21 మంది ప్రజలు, ఎస్పీ ని నేరుగా తమ సమస్యలను తెలిపారు. సమస్యలను విన్న వెంటనే ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు వచ్చినా ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. బాధితులకు సరైన సమయంలో న్యాయం జరిగినప్పుడు, పోలీసుల పట్ల గౌరవం నమ్మకం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. బాధితుల సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టి, బాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులను ఆదేశించారు.



## భారీగా నల్ల బెల్లం పటిక పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు

గూడూరు, జై భీమ్ న్యూస్

మహబూబాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి కిరణ్ ఆదేశాల మేరకు గూడూరు ఎక్సైజ్ సీఐ ఆధ్వర్యంలో కేసముద్రం మండలంలోని అర్పణ పల్లి శివారులో జరిపిన రూట్ వాచ్ లో 800 కిలోల పటిక, 150 కిలోల నల్ల బెల్లంతో పాటు 20 లీటర్ల నాటసారాయిని స్వాధీనం చేసుకుని మహీంద్రా బొలెరో వాహనం, ఒక మోటర్ సైకిల్‌ను స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగింది అని సీఐ భిక్షపతి తెలిపారు. ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయునది ఏమనగా నాటు సారా కేంద్రాలపై నాటు సారా ముడి సరుకు రవాణా దారులపై నిఘా పెంచామని, నాటు సారా తయారుచేసిన, అమ్మిన, కొనినా, రవాణా చేసిన, నాటు సారా తయారీకి ఉపయోగించు ముడి పదార్థాలైన బెల్లం, పట్టిక, నాటు సారా తయారీకి వాడే చెక్కర మరియు ఈస్టులను కూడా అక్రమంగా రవాణా చేసిన నిలువ చేసిన చట్ట పరంగా చర్యలు తీసుకోబడతాయని తెలియజేస్తున్నాము. విస్తృతంగా దాడులు నిర్వహించనున్నామని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోనున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేశ్వరి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



జై భీమ్ POWER OF PEOPLE

# కూలీలో సైమన్ పాత్రలో ఒదిగిపోయిన నాగ్



### ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో రజనీ ప్రశంసలు

'కూలీ' కథ చెప్పగానే అందులో సైమన్ పాత్ర తాను చేయాలన్నంత ఆసక్తి కలిగిందని దాన్ని నాగార్జున లాంటి నటుడు పోషించి అదరగొట్టారని అగ్ర కథానాయకుడు రజనీకాంత్ అన్నారు. ఆయన కీలక పాత్రలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'కూలీ' ఆగస్టు 14న విడుదల కానుంది. ఈసందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన 'ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో రజనీకాంత్ స్పెషల్ వీడియోతో తెలుగు వారిని పలకరించారు. తెలుగు సినీ ప్రేక్షకులకు నా నమస్కారం. నేను ఇండస్ట్రీక్రి వచ్చి 50 ఏళ్లు. ఈ సంవత్సరంలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో నేను నటించిన 'కూలీ' ఆగస్టు 14న రావడం సంతోషంగా ఉంది. తెలుగులో రాజమౌళి ఎలాగో తమిళంలో లోకేశ్ కనగరాజ్ అలా. ఆయన చేసిన సినిమాలన్నీ హిట్. ఇంకొక గొప్ప విషయం ఏంటంటే, ఇందులో పలువురు స్టార్స్ నటించారు. చాలాఏళ్ల తర్వాత సత్యరాజ్‌తో చేస్తున్నా. ఇక శ్రుతిహాసన్, ఉపేంద్ర, సౌబిన్‌లతో పాటు- ఆమిర్‌ఖాన్ స్పెషల్ అపియరెన్స్ ఉంది. ముఖ్యంగా నాగార్జున ఇందులో విలన్‌గా చేస్తున్నారు. అసలు 'కూలీ' సబ్జెక్ట్ విన్న వింటనే సైమన్ పాత్ర నేనే చేయాలన్న ఆసక్తి కలిగింది. ఆ పాత్ర ఎవరు చేస్తారా? అని ఎదురుచూశా. ఎందుకంటే చాలా స్టైలిష్‌గా ఉంటుంది. ఆర్నెళ్ల పాటు వెతికాం. ఈ పాత్ర గురించి ఒక నటుడితో ఆరుసార్లు సిటింగ్ అయింది. అయినా ఓకే అవలేదు' అని లోకేశ్ నాతో అన్నారు. 'ఎవరు ఆయన' అని నేను అడిగా. నాగార్జున పేరు చెప్పగానే ఆశ్చర్యపోయా. ఆ తర్వాత ఆయన ఒప్పుకొన్నారని తెలిసి సంతోషంగా అనిపించింది. ఎందుకంటే, డబ్బు కోసం సినిమాలు చేసే వ్యక్తి కాదు. ఆయనకు ఆ అవసరం లేదు. మేమిద్దరం 33 ఏళ్ల కిందట ఒక సినిమా చేశాం. అప్పుడు ఎలా ఉన్నారో, ఇప్పుడూ అలాగే ఉన్నారు. నాకు జుట్టు కూడా ఊడిపోయింది. నాగార్జునతో పని చేస్తుండగా 'మీ ఆరోగ్య రహస్యం ఏంటి' అని అడిగాను. 'ఏమీ లేదు సర్.. వ్యాయామం, ఈత, కొద్దిగా డైట్. సాయంత్రం 6 గంటలకు డిన్నర్ అయిపోతుంది. మా తండ్రి నుంచి వచ్చిన జీన్స్ కూడా ఒక కారణం. దాంతో పాటు, నా తండ్రి నాకో సలహా ఇచ్చారు. 'బయట విషయాలు తలలోకి ఎక్కించుకోవద్దని చెప్పారు' అని నాగార్జున నాతో చెప్పారు. 17 రోజుల షెడ్యూల్ కోసం ఇద్దరం థాయ్‌లాండ్ వెళ్లాం. అది నా జీవితంలో మర్చిపోను. సైమన్ పాత్రలో ఆయన నటన చూస్తుంటే, నాకే ఆశ్చర్యమేసింది. బాషా-ఆంటోనీ ఎలాగో.. కూలీ-సైమన్ అలా ఉంటుంది. ఇక ఇందులో అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందరినీ ఆకట్టు-కుంటుందని రజనీకాంత్ అన్నారు.




# ఎన్టీఆర్ డ్యాన్స్ అదుర్స్

### వార్-2 ప్రచారంలో హృత్రిక్ రోషన్

ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో రానున్న చిత్రం 'వార్ 2' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా వీరిద్దరూ వరుస పోస్టలతో ఆడియన్స్‌లో జోష్ పెంచారు. ఈ సినిమాలో ఎన్టీఆర్, హృతిక్ పోటాపోటీగా తలపడనున్న విషయం తెలిసిందే. ఇప్పుడు సోషల్ మీడియాలో హ్యాష్‌ట్యాగ్ విషయంలోనూ ఈ ఇద్దరూ పోటీపడ్డారు. మాటల యుద్ధం ప్రారంభించారు. ప్రచారంలో భాగంగా హృతిక్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఎన్టీఆర్ డ్యాన్స్‌పై ప్రశంసలు కురిపించారు. 'నేను ఇప్పటివరకూ వర్క్ చేసిన సహనటుల్లో రిహార్సల్స్ అవసరం లేని ఒకేఒక్క హీరో ఎన్టీఆర్. ఎంత కష్టమైన మూమెంట్ అయినా ఆయన ప్రత్యేకంగా రిహార్సల్స్ చేయాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ప్రతి స్టెప్ ఆయనకి సులభమే. ఈ సినిమా షూటింగ్ సమయంలో తన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను' అని తెలిపారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యశ్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా 'వార్ 2' రూపొందింది. కియారా అద్వాణీ కథానాయికగా కనిపించనున్నారు. మొదట ఈ సినిమా గురించి పోస్ట్ పెట్టిన హృతిక్. 'వార్ మొదలైంది. ఒక హ్యాష్‌ట్యాగ్ ఈ యుద్ధం గురించి మీకు చెబుతుంది. ఈ ట్యాగ్‌తోనే నేను ప్రత్యేకమైన సమాచారాన్ని పంచుకుంటాను' అని తెలిపారు. దీనిపై స్పందించిన ఎన్టీఆర్.. 'అప్‌డేట్స్, ప్రత్యేక విశేషాలు పంచుకుంటారా..!అనేది ఉపయోగించాలని మనం ముందే మాట్లాడుకున్నాం కదా. ఎందుకంటే అసలు యుద్ధం ప్రారంభమయ్యేది ఈవిధంగానే కాబట్టి ఈ హ్యాష్ ట్యాగ్‌నే వాడాలి' అంటూ రాసుకొచ్చారు. నేను చెప్పేది బాగుందని మీరు అన్నారు అంటే నేను గెలిచేసినట్లే.. హృతిక్ సర్' అంటూ ఎన్టీఆర్ ఓ ఎమోజీని పోస్ట్ చేశారు. వీరి పోస్టలు చూసినవారంతా సినిమా -టైటిల్‌కు తగినట్లుగానే వార్ చేసుకుంటున్నారని కామెంట్స్ చేస్తున్నారు. ఇద్దరు వారియర్స్ చేసుకున్న యుద్ధం మరో 10 రోజుల్లో మీ ముందుకురానుందని ఎన్టీఆర్ తెలిపారు.

# టాలివుడ్ కార్మిక సంఘాల సమ్మె

### ఉస్తాద్ భగత్‌సంగ్ షూటింగ్‌కు అంతరాయం




టాలీవుడ్ కార్మిక సంఘాలు సమ్మె సైరన్ మోగించాయి. రోజు వారి వేతనాలు 30శాతం వరకు పెంచమనడంతో అందుకు ఫిలిం ఛాంబర్ ఒప్పుకోకపోవడంతో సోమవారం నుండి ఫిలిం ఫెడరేషన్ సంఘాలు షూటింగ్స్ చేయకుండా బంద్‌కు పిలుపునిచ్చాయి. దాంతో టాలీవుడ్ లో మీడియం చిన్న సినిమాల షూటింగ్స్ ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. కానీ బడా నిర్మాణా సంస్థలు మాత్రమే షూటింగ్స్ ను ఆపేది లేదని ఎవరిని లెక్క చేయకుండా షూటింగ్స్ చేస్తున్నాయి. టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థలో ఒక-టైన మైత్రీ మూవీస్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ డైరెక్షన్ లో ఉస్తాద్ భగత్ సింగ్ చేస్తోంది. సీనియర్ నటీనటుల కాంబినేషన్ లో సీన్స్ ఉండడంతో షూటింగ్ ఆపితే ఎక్కువ నష్టం వస్తుందని భావించి షూటింగ్ చేస్తోంది. వేతనాలు పెంపు కొరకు తెలుగు సినిమా కార్మికులు నేటి నుంచి బంద్ కు పిలుపునివ్వడంతో చేసేదేమి లేక ముంబయి నుండి కార్మికులను తెప్పించి మరి షూటింగ్ నిర్వహిస్తోంది మైత్రి సంస్థ. అన్నపూర్ణ స్టూడియో లో ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ జరుగుతోంది. ముంబై నుండి కార్మికులు వచ్చారని తెలుసుకున్న యూనియన్ ప్రతినిధులు పవన్ కళ్యాణ్ షూటింగ్ ను అడ్డుకోవడానికి వెళ్లాయి. దానితో అక్కడ ఇరువురి మధ్య వాదనలు చెలరేగాయి. కార్మికులు ఒక వైపు బంద్ చేస్తుంటే ముంబయి నుండి వర్కర్స్ ను ఎలా తీసుకువస్తారు, మన కార్మికులు కష్టం హీరో పవన్ కళ్యాణ్ గారికి తెలియదా అని పవన్ కళ్యాణ్, మైత్రి సంస్థ పై మండి పడుతున్నాయి సినీ కార్మిక సంఘాలు.



# శ్రీవారి సన్నిధిలో కొడుక్కి పేరు

సినీనటుడు కిరణ్ అబ్బవరం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో కిరణ్ అబ్బవరం తన సతీమణి రహస్య గోరక్‌తో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో పండితులు వారికి వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తన కుమారుడు హనుమ జయంతి రోజు జన్మించాడని, అందుకే హను అబ్బవరం అనే పేరు పెట్టినట్లు-చెప్పారు.